జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :150 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 13 గురువారం 2025




## ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు

# పలు సంస్థల క్యూ



### లోకేశ్‌ను కలిసిన ఫార్చ్యూన్ కంపెనీ సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

### పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం

అమరావతి: ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు క్యూకడుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబుతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీ నుంచి లూలు సంస్థ వెళ్లిపోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తమ సంస్థలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయి. అయితే తాజాగా ఏపీ మంత్రి నారా లోకేష్‌ను ఫార్చ్యూన్ 500 కంపెనీ సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న బుధవారం కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి సిఫీ చైర్మెన్ రాజు వేగేశ్న సుముఖత వ్యక్తం చేశారు. విశాఖలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుపై నారా లోకేష్ చర్చించారు. ఏపీలో పెట్టుబడులకు ప్రస్తుత అవకాశాలను మంత్రి లోకేష్ వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై వివరణ ఇచ్చారు. నూతనంగా తీసుకువచ్చిన ఐటీ పాలసీల గురించి లోకేష్ ప్రస్తావించారు.

కాగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాకపోవడంతో ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకలేదు. దీంతో యువత చాలా నష్టపోయింది.

గత జగన్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాధి కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గ్రహించారు. అందుకే..

ఈ ఏడాది మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి, పరిశ్రమల ఏర్పాటుకు దేశవిదేశీ సంస్థలు క్యూ కడుతున్నాయి.



# భక్తుల మనోభావాలే మాకు ముఖ్యం

అమరావతి: 'తిరుమల వేంకటేశ్వరస్వామికి దేశవ్యాప్తంగా కోట్ల మంది భక్తులు ఉన్నారు. వారి మనోభావాలు గాయపడకూడదన్నదే నా అభిమతం. తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరగడం నిజంగా దురదృష్టకరం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదన్నదే నా బలమైన ఆకాంక్ష' అని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. దక్షిణ భారతంలోని ఆలయాల యాత్రకు శ్రీకారం చుట్టిన పవన్‌కల్యాణ్.. కేరళలోని చొట్టనిక్కరలో ఉన్న శ్రీఅగస్త్య మహర్షి ఆలయం, ఆశ్రమాన్ని బుధవారం సందర్శించారు. పవన్‌కల్యాణ్‌కు ఆలయ పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ ఆకృతిని, కట్టడాలను ఆయన ఆసక్తిగా పరీక్షించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. 'నెయ్యి కల్తీ వ్యవహారంలో పాత్రధారులను అరెస్టు చేయడం దర్యాప్తులో భాగం. ఇది సంతోషదాయకం.భవిష్యత్తులో తితిదే ప్రసాదం విషయంలో, ఇతర వ్యవహారాల్లో జాగ్రత్తలు పాటించాలి' అని సూచించారు. 'దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన నా వ్యక్తిగత అంశం. దీనికి, రాజకీయాలకు సంబంధం లేదు. సుమారు నాలుగున్నరేళ్ల కిందట చెల్లించుకోవాల్సిన మొక్కుల నిమిత్తం ఆరోగ్యం సహకరించకున్నా వచ్చా. కేరళతోపాటు తమిళనాడులో ఉన్న ఆలయాలను దర్శించుకుంటున్నా' అని వెల్లడించారు. అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడిన ఎర్రచందనం అమ్మకం విషయంలో దేశం మొత్తానికి నూతన విధానం తీసుకురావాలని కేంద్రాన్ని కోరామని వివరించారు.

ఆయుర్వేద చికిత్సపై పవన్ వాకబు

ప్రత్యేక పూజల అనంతరం అగస్త్య ఆశ్రమంలో ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే మూలికలు, మొక్కల గురించి ఆశ్రమ వైద్యులు విష్ణుయోగి, మణియోగి పవన్‌కల్యాణ్‌కు వివరించారు. అగస్త్య మహర్షి పురాణాలు, వేదాల్లో చెప్పినట్లు మర్మ చికిత్సకు మూలికలు ఎలా ఉపయోగపడతాయో తెలుసుకున్నారు. కలరిపయట్టు యుద్ధకళ, ఆశ్రమం ఆవరణలోని శివలింగం గొప్పదనాన్ని తెలుసుకున్నారు. లింగశక్తి, శ్రీశక్తి గురించి వివరించే చిత్రాలను చూశారు. సుదీర్ఘంగా తనను బాధ పెడుతున్న స్పాండిలైటిస్ సమస్యకు ఆయుర్వేదంలో అవలంబించే చికిత్స విధానాలను పవన్‌కల్యాణ్ తెలుసుకున్నారు. దర్శనం అనంతరం ఆశ్రమంలోని ప్రత్యేక చికిత్సాలయాన్ని సందర్శించారు. పవన్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారుకేరళలోని తిరువల్లం శ్రీపరశురాముడిని దర్శించుకున్న పవన్‌పరశురాముడి ఆలయ ప్రాంగణంలో పవన్‌కల్యాణ్, ఆయన కుమారుడు అకీరా నందన్

అమరావతి: పురాతనమైన కేరళలోని తిరువల్లం శ్రీపరశురాముడి ఆలయాన్ని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ బుధవారం దర్శించుకున్నారు. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు అధికారులు, ప్రధాన అర్చకులు పవన్‌కల్యాణ్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీమహావిష్ణువు దశావతారాల్లో ఆరో అవతారమైన శ్రీపరశురాముడికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు పూజలు నిర్వహించి వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందించారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఉప ఆలయాలను దర్శించుకున్నారు. పవన్‌కల్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారు.

# బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోతున్నాయి

### మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి



**అమరావతి:** బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు వెల్లడించారు. చనిపోయిన కోళ్లను.. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపగా.. అవి బర్డ్ ఫ్లూ వల్లే చనిపోయినట్లు నివేదికలో స్పష్టమైందని చెప్పారు. ఈ వ్యాధి వల్ల ఏలూరు జిల్లా బాదంపూడిలో 2 లక్షల కోళ్లు, ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెంలో 7 వేల కోళ్లు చనిపోయినట్టు సమాచారం ఉందన్నారు. బుధవారం అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. పౌల్ట్రీలలో ఉన్న గుడ్లను కూడా పూడ్చి వేయించామని చెప్పారు. ఈ బర్డ్ ఫ్లూ కారణంగా దాదాపు 5 లక్షల కోళ్లు చనిపోయినట్లు సమాచారం ఉందని.. కానీ 40 లక్షల కోళ్లు చనిపోయినట్లు ప్రచారం అయితే జరుగుతోందన్నారు. స్వల్ప ఉష్ణోగ్రతలో ఇలాంటి పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈ బర్డ్ ఫ్లూ ప్రబలిన ప్రాంతాల్లో 10 కిలోమీటర్ల పరిధిలోని షాపులను మూసి వేశామన్నారు. ఇక బర్డ్ ఫ్లూ వల్ల ఆందోళన చెందాల్సిన పని లేదని స్పష్టం చేశారు. ఉష్ణోగ్రతలు ఎంత వేగంగా పెరిగితే అంతే వేగంగా ఈ వ్యాధి తగ్గుతుందన్నారు. పౌల్ట్రీలలో శానిటేషన్ సరిగ్గా లేకపోవడం వల్ల ఈ వ్యాధి వచ్చిందన్నారు. రాష్ట్రంలో 10 కోట్లకు పైగా కోళ్లు ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మరోవైపు తెలంగాణలో సైతం లక్షలాది కోళ్లు ఈ వ్యాధి వల్ల మరణిస్తున్నాయి. ఇక మార్కెట్‌లో చికెన్ ధరలు సైతం అమాంతంగా పడిపోయాయి. కేజీ చికెన్ ధర రూ. 150గా ఉంది. అయినా చికెన్ కొనుగోలు చేసేందుకు వినియోగదారులు భయాందోళనలకు గురవుతోన్నారు.



## మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే..

# అందరి లెక్కలు తేలుస్తా

### చంద్రబాబు మోసాలు ప్రజల్లో ఎండగట్టాల్సిందే

### సూపర్ సిక్స్ హామీలపై చేతులెత్తేసిన చంద్రబాబు

### రోజురోజుకూ ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత

### గుంటూరు నేతల సమావేశంలో జగన్ కీలక వ్యాఖ్యలు

**అమరావతి:** ఎపి ప్రభుత్వం మీద వ్యతిరేకత రోజురోజుకీ పెరుగుతోందని వైఎస్ఆర్ సిపి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని, అందరి లెక్కలు తేలుస్తామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ నేతలతో జరిగిన భేటీలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. సిఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామిల్లో ఏవీ నెరవేర్చడం లేదని దుయ్యబట్టారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత రోజు రోజుకీ తీవ్రమవుతోందని జగన్ తెలియజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై చంద్రబాబు చేతులెత్తేశారని విమర్శలు గుప్పించారు. అందుకే ఏవేవో సాకులు చెబుతూ..అవి ప్రజలు నమ్మేలా ప్రచారం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు వంచన, దారుణ మోసాలను.. మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అందుకోసం రోజూ ప్రజల్లో ఉండాలని,

మిగతా 2లో



# గ్రూప్-2 పరీక్షల హాల్‌టిక్కెట్లు విడుదల

అమరావతి: ఈ నెల 23వ తేదీన జరగాల్సిన గ్రూప్-2 పరీక్షలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హాల్ టికెట్లను బుధవారం విడుదల చేసింది. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఏపీపీఎస్సీ తెలిపింది. 23న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు పరీక్ష జరగనుంది. కాగా.. పరీక్షా కేంద్రాలకు కేవలం హాల్ టికెట్ మాత్రమే తీసుకురావాలని, వేరే వస్తువులను ఏమీ తీసుకురావొద్దని ఏపీపీఎస్సీ సూచించింది.

ఉదయం న్యూస్

# మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే..అందరి లెక్కలు తేలుస్తా

ప్రజలతో మరింత మమేకం కావాలని జగన్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసిన చంద్రబాబు ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో దారుణమైన పరిస్థితులు తప్పవని అన్నారు. '201924 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచింది. ఆ టైంలో చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా పాలన నడిచింది. లంచాలకు తావు లేకుండా రూ. 2.71 లక్షల కోట్లు డీబీటీ చేశాం. కోవిడ్ వల్ల ఆదాయం తగ్గినా హామీలు అమలు చేశాం. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం. కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశాం. మనం చేసిన అభివృద్ధి ప్రజల కళ్ల ముందే ఉంది. ఇప్పుడు చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టారు. బాబు మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేశారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలు తిరోగమనంలో ఉన్నాయి. మన హయాంలోని పథకాలన్నీ రద్దు చేశారు. మొన్నటి ఎన్నికల్లో 40 శాతం ఓట్లు



వచ్చాయి. కూటమి కంటే మనకు 10 శాతం ఓట్లు మాత్రమే తగ్గాయి. కారణం.. వారిలా నేను అబద్దాలు చెప్పలేకోవడం, కానీ, జగన్.. కార్యర్తలు, ప్రజలందరి మనసులో ఉన్నాడు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీత ఉండాలి. మీ జగన్ మరో 25-30 సంవత్సరాలు రాజకీయాల్లో ఉంటాడు. మనం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాం. ప్రజల కోసం ఇన్ని బటన్లు నొక్కిన మనకే ఈ పరిస్థితి ఉంటే.. రేపు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన ఈ సర్కార్ పరిస్థితి ఏంటని అన్నారు. రాష్ట్రంలో స్కాంలు తప్ప ఏం జరగడం లేదు. దోచుకోవడం, పంచుకోవడమే జరుగుతోంది. ప్రశ్నిస్తున్నవారిపై 111 సెక్షన్ కేసులు పెడుతున్నారు. తీవ్రవాదులపై పెట్టే కేసులతో వేధించి జైళ్లలో పెడుతున్నారు. వైఎస్సార్‌సీపీ కేడర్ అరెస్టులకు భయపడొద్దు. మంచి పాలన చేస్తే ప్రజలు ఆదరిస్తారు. ఇలాంటి అన్యాయాలు చేస్తే ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. రాబోయేది జగన్ 2.0 పాలన. మళ్లీ అధికారంలోకి వస్తాం. అందరి లెక్కలు తేలుస్తాం. అన్యాయాలు ఎవరు చేసిననా వదిలిపెట్టం.

తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెడతాం. మన పాలనలో రెండున్నరేళ్లు కోవిడ్ ఉంది అందుకే కార్యకర్తలకు చేయాల్సింది చేయలేకపోయాం. జగన్ 2.0లో ప్రతీ కార్యకర్తకు తోడుంటాం.

# శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన

హైదరాబాద్,: తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బందికి వివరాలు అందజేయాలని సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 'బీసీలకు 42శాతంరిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం. రాజకీయ లబ్ది పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నాం' అని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పై అసెంబ్లీలో లెక్కలతో సహా సీఎం సభ దృష్టికి తెచ్చారని, అసెంబ్లీలో చర్చ సందర్భంగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సలహాలు సూచనలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని ఆయన పేర్కొన్నారు. 3.1శాతం మంది మాత్రమే ఇంటి యజమానులు సర్వేలో పాల్గొనలేదన్నారు. కొద్దిమంది ఇంటికి తాళాలు వేసి వెళ్లారని ఆయన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వాళ్ళు ఉద్దేశపూర్వకంగా సర్వేకు రాలేదని, సర్వేలో పాల్గొని వారి కోసం మరోసారి కుటుంబ సర్వేకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. టోల్ ఫ్రీ ద్వారా కూడా సమాచారాన్ని ఇస్తే ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని భట్టి విక్రమార్క తెలిపారు. మండల కేంద్రాల్లో రాష్ట్ర జనాభా లెక్కల్లోకి రావాలని అందర్ని కోరుతున్నామన్నారు. అంతేకాకుండా.. 'లెక్కలోకి వచ్చి జన జీవన స్రవంతిలో కలవాలని కేసీఆర్ లాంటి వాళ్ళను కోరుతున్నాను. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాల నమోదు పూర్తి చేసి? లెక్కలన్నీ క్యాబినెట్ లో పెట్టి బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. మార్చి మొదటి వారంలో క్యాబినెట్ లో పెట్టి తర్వాత అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేస్తాం. .ఈ బిల్లును కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం. పార్లమెంటు లో కూడా ఈ బిల్ పెట్టి ఆమోదించేలా రాహుల్ గాంధీని, ప్రధానిని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కూడా గడతాం. దశాబ్దాల బిసిల కల నెరవేర్చుతాం. కలసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను తీసుకుని ఢిల్లీ వెళతాం. స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తాం. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మేం చేసే కార్యక్రమానికి మద్దతు పలకాలని కోరుతున్నాం. ప్రగతిశీల భావజాలలు ఉన్న అందరు కలిసి రావాలి.' అని భట్టి విక్రమార్క అన్నారు.

# 'స్థానిక' ఎన్నికలు ఇప్పట్లో లేనట్లే!

**హైదరాబాద్:** తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని



భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది.

ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

# సంజయ్ మల్హోత్రా సంతకంతో కొత్త 50 నోటు

ముంబయి,: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో కొత్తగా రూ.50 నోట్లను జారీ చేయనుంది. ఆర్‌బీఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో ఈ నోట్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం చాలా వరకు నోట్లు మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ పేరుతో ప్రింట్ అయినవే సర్క్యులేషన్‌లో ఉన్నాయి. ఆయన స్థానంలో సంజయ్ మల్హోత్రా గతేడాది డిసెంబర్‌లో గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మహాత్మ గాంధీ సిరీస్‌లో కొత్త రూ.50 నోట్లను జారీ చేయాలని

నిర్ణయించినట్లు ఆర్‌బీఐ బుధవారం తెలిపింది. ప్రస్తుతం చలామణీలో ఉన్న పాతనోట్లు చెల్లుబాటు అవుతాయని ఆర్‌బీఐ పేర్కొనింది.

# ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

**న్యూఢిల్లీ:** ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షనల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

# ఇంత వరకు హొంగార్డులకు జీతాలు ఇవ్వకపోడం సిగ్గుచేటు

**హైదరాబాద్:** చిన్నజీతాలతో జీవితాలు నెట్టుకొచ్చే వారికి 12 రోజులు గడుస్తున్నా జీతాలు ఇవ్వకపోవడం దారుణమని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 16వేలకు పైగా ఉన్న హొంగార్డులకు 12 రోజులు గడస్తున్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హొంగార్డులు చేతిలో చిల్లిగవ్వలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఈఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఉందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని ధ్వజమెత్తారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీరికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు పెడుతున్నారని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన అని ఆక్షేపించారు. హొంగార్డులకు వేతనాలు తక్షణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# జీహెచ్‌ఎంసీ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించింది : కోదండరామ్

హైదరాబాద్:జీహెచ్‌ఎంసీ కార్మికులు చేస్తున్న సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ జనసమితి మద్దతు ఇచ్చిన ఐఎన్‌టీయూసీ అనుబంధ మునిసిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో జరిగిన జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు, కార్మికుల సమావేశంలో ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి, కనీస వేతనాల బోర్డు ఛైర్మన్ జనక్‌ప్రసాద్, సత్యజిత్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అదిల్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి ఏవీఎస్ గాంధీ, అదనపు ప్రధాన కార్యదర్శి శివకుమార్, టీజేఏసీ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ, జీహెచ్‌ఎంసీ కార్మిక యూనియన్ నాయకులతో కలిసి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చిస్తానన్నారు. ఈ సందర్భంగా హయత్‌నగర్, ఎల్‌బీనగర్, సరూర్‌నగర్ సర్కిళ్లకు చెందిన పలువురు ఉద్యోగులు, కార్మికులు సంజీవరెడ్డి సమక్షంలో ఐఎన్‌టీయూసీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జోనల్ ప్రెసిడెంట్ శివకుమార్, కార్యదర్శి శరణ్‌జిత్‌సింగ్, నాయకులు శివరాజ్, మహేష్, నరసింహ, యాదగిరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ డేటా అత్యంత భద్రం

**న్యూఢిల్లీ:** లోక్‌సభతో పాటు ఆయా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ డేటా తారుమారు అయ్యిందంటూ కొంతకాలంగా ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ స్పందించారు. ప్రతిపక్షాల ఆరోపణలను ఖండించారు. 'పోలింగ్ బూత్ స్థాయి అధికారులతో సహా లక్షలాది మంది సిబ్బంది పోలింగ్ డేటాలో పాలు పంచుకుంటారు. కాబట్టి, పొరబాటు జరగడానికి ఆస్కారం ఉండదు. ఈసీ నిష్పక్షపాతంగా ఉండే వ్యవస్థ. అత్యంత నమ్మకమైనది. ఎవరైనా తప్పు చేస్తే మా వ్యవస్థ సహించదు. పోలింగ్ డేటా వ్యవస్థ పకడ్బందీగా ఉంది. ఎటువంటి తప్పిదాలకు తావులేదు' అని 'లోక్‌సభ 2024 అట్లాస్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పేర్కొన్నారు. సార్వత్రిక సమరానికి సంబంధించి ఎన్నికల సంఘం విడుదల చేసిన పోలింగ్ డేటా లో తేడాలు ఉన్నాయంటూ ఇటీవల ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే.

# ప్రారంభమైన మినీ మేడారం



హైదరాబాద్:ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర పేరు కాంచింది. ఈ క్రమంలోనే నేటి నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం అయ్యింది. బుధవారం నుంచి 15వ తేదీ వరకు జాతర జరగనుంది. సాధారణంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుంది. మధ్యలో వచ్చే ఏడాది మాత్రం మినీ జాతరను నిర్వహిస్తారు. బుధవారం మండమెలిగే పండుగతో మినీ జాతరను ప్రారంభించారు. ఇక గురువారం నాడు మండమెలిగే పూజలు.. శుక్రవారం నాడు భక్తుల మొక్కుల చెల్లింపు.. శనివారం నాడు చిన్నజాతర నిర్వహిస్తారు. జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. మినీ జాతరకు 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు జాతర నేపథ్యంలో వనదేవతలు సమ్మక్క-సారలమ్మల దర్శనం కోసం భక్తులు ఇప్పటికే భారీగా తరలివచ్చారు. దీంతో మేడారం పరిసర ప్రాంతాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. మినీ జాతర కోసం ప్రభుత్వం రూ.5.30 కోట్లు కేటాయించింది.

# 2008 డీఎస్సీ అభ్యర్థులకు కొలువులు

**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డీఎస్సీ 2008లో నష్టపోయిన బాధితులకు మరోవారంలో కొలువులు దక్కనున్నాయి. గతంలోనే ఈ మేరకు ప్రకటన ఇచ్చనప్పటికీ దానిని రేవంత్ సర్కార్ నిలబెట్టుకోలేదు. దీంతో మరోమారు డీఎస్సీ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే ఈసారైనా ప్రభుత్వం మాటమీద



నిలబడుతుందో.. లేదో.. అన్నది వేచిచూడాల్సిందే. అసలు సంగతేమంటే.. డీఎస్సీ-2008లో నష్టపోయిన మొత్తం 1399 మంది అభ్యర్థులకు విద్యాశాఖ వారం రోజుల్లో కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వారందరినీ సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా నియమిస్తూ ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉమ్మడి ఏపీలో అప్పట్లో చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయంతో ఉత్తమ మార్కులు సాధించినా.. మెరిట్ జాబితాలో ఉన్నప్పటికీ బీఈడీ అభ్యర్థులు ఉద్యోగాలకు దూరమయ్యారు. దీంతో అప్పటి నుంచి తమకు న్యాయం చేయాలని వారంతా సర్కార్‌తో పోరాడుతూనే ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వారందరికీ కాంట్రాక్టు విధానంలో ఎస్జీటీ ఉద్యోగాలను మినిమం టైమ్ స్కేల్ కింద ఇవ్వాలని 2024 సెప్టెంబరు 24న నిర్ణయం తీసుకుంది. 2008 డీఎస్సీలో నష్టపోయిన వారిలో 2,367 మంది అభ్యర్థులు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ లెక్కలు తీసింది. ఆ మేరకు వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన కూడా చేశారు. రేవంత్ సర్కార్ ఆదేశాల మేరకు వీరందరికి కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చేందుకు అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. మరో వారం రోజుల్లో వారికి నియామకపత్రాలు అందజేస్తామని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు గత ఏడాది నవంబర్‌లో ఈవీ నరసింహారెడ్డి ప్రకటించారు కూడా.

# సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు

కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న



ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్రప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు

యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

# పిల్లల్ని ఇలా పెంచితే.. బెస్ట్ పేరెంట్స్ మీరే







పిల్లల పెంపకం సులభమైన విషయం కాదు. పిల్లల భవిష్యత్తు గురించిన చాలా విషయాలు తల్లిదండ్రుల ఆలోచనలు, ఆచరణ, పెంపకంపైనే ఆధారపడి ఉంటాయి. తల్లిదండ్రులు పిల్లల్ని.. సరైన దారిలో నడిపించడంతో పాటు.. వారిని బాధ్యతాయుతంగా తీర్చిదిద్దాలి. పిల్లల మంచిగా పెంచడానికి ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఫ్రెండ్లీగా ఉండండి.. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలతో ఫ్రెండ్లీగా ఉండరు. వాళ్లమీద యజమాయిషీ చేయిస్తూ ఉంటారు.

తల్లిదండ్రులు, పిల్లల మధ్య స్నేహపూర్వకమైన వాతావరణం ఉండదు. కొంతమంది పిల్లలు వాళ్ల సమస్య గురించి చెప్పినా కసురుకుంటూ ఉంటారు. దీంతో చిన్నారులు వారి మనసులోని భావాలను తల్లిదండ్రులతో పంచుకోవడానికి ఇష్టపడరు. ఇలాంటి వాతావరణం కుటుంబ సభ్యుల మధ్య ఉండటం అంత మంచిది కాదు. అందుకే ఇంట్లో ఎప్పుడూ స్నేహపూర్వకమైన, సరదాలతో కూడిన వాతావరణం ఉండేలా తల్లిదండ్రులు చూసుకోవాలి. అలాగని పూర్తిగా వారికి స్వేచ్ఛనివ్వమని కాదు. వారికి స్నేహహస్తాన్ని అందిస్తూనే.. తప్పు చేస్తున్నప్పుడల్లా హెచ్చరిస్తుండాలి.

అరవొద్దు.. పిల్లలకు కొన్నిసార్లు చిన్న చిన్న పనులు చేయమని చెప్తుంటాం. వారు ఆ పనులు చేయకపోతే తిట్టడం, కొట్టడం, అరవడం చేస్తే పిల్లలు ఇంకా మొండిగా తయారవుతారు. ఆప్యాయంగా దగ్గరకి పిలుచుకుని చెప్తే పిల్లలు మాట వింటారు. వేరేవాళ్లతో పోల్చవద్దు.. చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను వేరే పిల్లలతో పోలుస్తారు. ఇలా చేస్తే.. వాళ్లు నెగటివ్‌గా ఎఫెక్ట్ అవుతుంటారు. మీ పిల్లల్లో ఉన్న ప్రత్యేక లక్షణాలను తెలుసుకోండి. వాటిని మెరుగుపరచడానికి కావలసిన తోడ్పాటు అందించండి.

ఇతరులతో పోల్చకండి. మీ పిల్లలు అందరికంటే ప్రత్యేకమైన వారిని గుర్తించండి. ఒత్తిడి పెట్టవద్దు.. కొందరు తల్లిదండ్రుల వారి పిల్లలపై లక్ష్యాలు, ఆశయాలను బలవంతంగా రుద్దుతుంటారు. ఇలాంటి వాతావరణంలో పెరిగే చిన్నారులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతుంటారు. ఫలితంగా వారు చేయాలనుకున్న వాటిని చేయలేకపోతుంటారు. అంతేకాదు.. ఒత్తిడి కారణంగా వాళ్లలో క్రియేటివిటీ పోతుంది. వాళ్ల ఆసక్తిని గుర్తించి, వారిని ఎంకరేజ్ చేయాలి.

# మీ కళ్లు బాగా కనిపిస్తాయ్..!

మనిషికి కంటిచూపు చాలా ముఖ్యమని మనకు తెలుసు. కానీ, డిజిటల్ జనరేషన్‌లో దృష్టి సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. వయస్సు మీద పడే కొద్దీ.. రావాల్సిన ఇబ్బందులు చిన్నవయస్సు లోనే వచ్చేస్తున్నాయ్. దేశంలో ప్రతి వందమంది చిన్నారుల్లో ఇద్దరి నుంచి ఐదుగురి వరకు కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు, గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణాల్లోనే వీరి సంఖ్య ఎక్కువగా ఓ సర్వేలో తేలింది. ఈ ప్రపంచ దృష్టి దినోత్సవం.. ప్రతి ఏడాది అక్టోబర్ రెండో గురువారం నాడు దృష్టి దినోత్సవం నిర్వహిస్తుం టారు. కంటి ఆరోగ్యం, దృష్టి సంరక్షణపపపై అవగాహన పెంచ డానికి ఇది జరుపుతారు. ఈ నేపథ్యంలో.. కంటి ఆరోగ్యానికి హాని చేసే అలవాట్లు, కంటిని సంరక్షించే అలవాట్ల గురించి ఈ స్టోరీలో చూద్దాం.

ఆరోగ్యకరమైన ఆహారం.. కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి పోషకాలు పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా విటమిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలు తీసుకోండి. ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత, కంటిశుక్లం వంటి అనారోగ్యాల ముప్పును తగ్గించడానికి సహాయపడుతుంది.

ప్రశాంతంగా నిద్రపోండి.. కంటి ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. నిద్రను నిర్లక్ష్యం చేస్తే.. కళ్లు పొడిబారడం, కంటి సమస్యలు, దృష్టి సమస్యలు ఎదురవుతాయి.

రెగ్యులర్ కంటి పరీక్షలు చేయించుకోండి.. మీ కళ్లను ఆరునెలలకు, ఏడాదికి ఒకసారైన వైద్య పరీక్షలు చేయించుకోవాలి. దీంతో కంటి సమస్యలు, దృష్టి సమస్యలను ముందుగానే గుర్తించచ్చు.

సరిపడా నీళ్లు తాగండి..కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, సరిపడా నీళ్లు తాగడం చాలా ముఖ్యం. హైడ్రేట్‌గా ఉండే.. కళ్లు పొడిబారవు, కంటి లూబ్రికేషన్‌ను మెయింటేన్ చేయవచ్చు. మీ కళ్లను రక్షించుకోవడానికి రోజుకు.. కనీసం 8 గ్లాసుల నీళ్లు తాగాలి.

సన్‌గ్లాసెస్ పెట్టుకోండి.. బయటకు వెళ్లినప్పుడు మీ కళ్లను యూవీ కిరణాల నుంచి సంరక్షించుకోవడానికి.. సన్ గ్లాసెస్ పెట్టుకోండి. తద్వారా, సూర్యరశ్మి వలన కలిగే కంటిశుక్లం, కంటి సమస్యల ముప్పును తగ్గిస్తుంది.

స్క్రీన్‌కు బ్రేక్ ఇవ్వండి.. ఎక్కువసేపు స్క్రీన్‌లను చూస్తూ ఉండటం వలన డిజిటల్ కంటి ఒత్తిడి, కళ్లు పొడిబారడం, దృష్టి సమస్యలకు కారణమవుతుంది. మీ కళ్లకు విశ్రాంతి ఇవ్వడానికి డిజిటల్ స్క్రీన్‌లకు కొంత బ్రేక్ ఇవ్వండి.

పరిశుభ్రత పాటించండి.. మురికి చేతులతో మీ కళ్లను తాకవద్దు. అపరిశుభ్రంగా ఉన్న చేతులతో కళ్లు తాగితే కంటి ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది.











వీటికి దూరంగా ఉండండి.. స్మోకింగ్‌కు దూరంగా ఉండండి.. స్మోకింగ్ కంటిశుక్లం, మచ్చల క్షీణత, కంటి సమస్యల ముప్పు పెంచుతుంది. ధూమపానం.. కళ్లను పొడిబారేలా చేస్తుంది. కంటి ఆరోగ్యానికి హాని చేస్తుంది.

కళ్లను రుద్దొద్దు.. తరచుగా కళ్లను రుద్దడం వల్ల చికాకు, మంట వంటి సమస్యలు ఎదురవుతాయి. దీని కారణంగా.. కార్నియాకు హాని కలిగే ప్రమాదం ఉంది. కళ్లను తరచూ రద్దితే.. కళ్లు పొడిబారడం, కండ్లకలక, కంటి సమస్యలను తీవ్రతరం చేస్తుంది.

కాంటాక్ట్ లెన్స్ పరిశుభ్రత పాటించకపోతే.. కాంటాక్ట్ లెన్స్‌లను సరిగ్గా శుభ్రం చేయకపోవడం, వాటిని జాగ్రత్తగా చూసుకోవడం వల్ల కంటి ఇన్ఫెక్షన్‌లు, కార్నియల్ అల్సర్‌లు, మీ కంటి చూపును దెబ్బ తీసే ప్రమాదం ఉంది.

లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే.. అస్పష్టమైన దృష్టి, కంటి నొప్పి, దృష్టిలో ఆకస్మిక మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే.. అవసరమైన వైద్య సంరక్షణను ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది. ఇది మీ కంటి అనారోగ్యాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది.

స్క్రీన్ టైమ్ ఎక్కువ వద్దు.. కంప్యూటర్‌లు, ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి డిజిటల్ స్క్రీన్‌లు ఎక్కువగా చూస్తే.. కంటి ఒత్తడి, కళ్లు పొడిబారడం, దృష్టి సమస్యలు ఎదరవుతాయి. మీ కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికి.. వాటికి దూరంగా ఉండటం మేలు.









# కొబ్బరి పాలలో కలిపి జుట్టుకి అప్లై చేస్తే పొడుగ్గా పెరుగుతుంది

కొబ్బరి పాలలో ఈ రెండు కలిపి జుట్టుకి అప్లై చేస్తే పొడుగ్గా పెరుగుతుంది. కొబ్బరి పాలలో ఎన్నో హెల్తీ, బ్యూటీ బెనిఫిట్స్ దాగి ఉన్నాయి. కూరల్లో కొబ్బరిపాలు వేసి వండుతారు. చర్మ ఆరోగ్యానికి, జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో కొబ్బరి పాలని వాడొచ్చు. కొబ్బరిపాల వల్ల వివిధ ప్రయోజనాలను, చర్మ సంరక్షణకు ఎలా వాడాలో చూద్దాం. కొబ్బరిపాలతో ప్రయోజనాలు.. కొబ్బరి పాలలో ఉండే లారిక్ యాసిడ్ గుండె ఆరోగ్యానికి మంచిది. కొలెస్ట్రాల్‌ని తగ్గించడంలో సాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సాయపడుతుంది. ఆహారంతో పాటు కూరల్లో కొబ్బరి పాలని చేర్చుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపరచడంలో సాయపడతాయి. ఇది ఎసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యల్ని తగ్గించంలో సాయపడుతుంది. చర్మానికి.. చర్మాన్ని క్లీన్ చేయడంలో రెండు టీ స్పూన్ల చిక్కటి కొబ్బరి పాలని తీసుకోండి. దీంట్లో శుభ్రమైన గుడ్డని ముంచి ముఖానికి రాయండి. దీని వల్ల చర్మంలోని మురికి, జిడ్డు పోతుంది. అదే విధంగా, కొబ్బరిపాలు, తేనె, గుడ్డు మూడింటిని కలిపి ఫేస్ మాస్క్ వేసుకోవచ్చు. దీని వల్ల చర్మం తేమగా, మృదువుగా తయారవుతుంది. హైడ్రేషన్.. చర్మం తేమని నిలుపుకోవడంలో సాయపడుతుంది. కొబ్బరిపాలు చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచుతాయి. ఇది చర్మ తేమని కోల్పోకుండా చేస్తుంది. చర్మం పొడిబారకుండా, ముడతలు లేకుండా మంచి చర్మాన్ని పొందడానికి సాయపడుతుంది. అలాగే, ఇది చర్మం స్థాయిని బ్యాలెన్స్ సాయపడుతుంది. ఇది చర్మాన్ని బ్యాక్టీరియాతో పాటు ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. చర్మానికి మంచి గ్లో రావడానికి కొబ్బరిపాలు బాగా ఉపయోగపడతాయి. ఇందులో ఉండే విటమిన్ సి, విటమిన్ ఇ చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. ఇది చర్మంపై నల్ల మచ్చలు, మడతలు తగ్గించడానికి సాయపడుతుంది. కొబ్బరి పాలతో బ్యూటీ బెనిఫిట్స్.. కొబ్బరిపాలను మనం బ్యూటీని పెంచుకోవడంలో కూడా వాడుకోవచ్చు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, పోషకాలు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇది స్కిన్ బ్యూటీ, ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో చాలా సాయపడుతుంది. కొబ్బరిపాలను క్రమం తప్పకుండా, కనీసం వారానికి ఓసారి వాడే వారికి బ్యూటీ బెనిఫిట్స్ అందుతాయి. ఎముకల ఆరోగ్యం.. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగ్గా చేయడంలో కూడా కొబ్బరి పాలు బాగా ఉపయోగపడతాయి. కొబ్బరి పాలలో ఉండే కాల్షియం ఎముకలు, దంతాల ఆరోగ్యానికి సాయపడుతుంది. ఇది బోలు ఎముకల సమస్యని తగ్గించడంలో సాయపడు తుంది. అదే విధంగా, కొబ్బరిపాలు శరీరంలో మంటను తగ్గించడంలో సాయపడు తుంది. కొబ్బరి పాలలో యాంటీ ఆక్సిడెంట్స్ మంటను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటి స్ వంటి పరిస్థితులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. కొబ్బరిపాలలో ఉండే విటమిన్లు, మినరల్స్ ఇమ్యూనిటీని బలంగా చేస్తా యి. ఇది ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా శరీరాన్ని కాపాడుతుంది. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడేందుకు కొబ్బరిపాలు, గుడ్డు, పెరుగు కలిపి హెయిర్ మాస్క్ తయారు చేయండి. దీనివల్ల జుట్టుకి పోషణ అందుతుంది. తేమగా ఉంటుంది. వారా నికి ఓ సారి అప్లై చేస్తే మంచిది. జుట్టు ఆరోగ్యాన్ని మెరుగు పరచడం లో సాయపడుతుంది.



# ఇంట్లో ఫ్యాన్‌ని ఈజీగా ఇలా క్లీన్ చేయండి..







మనం ఇంటి ఎంత క్లీన్ చేసినా ఫ్యాన్‌ని క్లీన్ చేయడం మర్చిపోతుంది. దీని వల్ల ఫ్యాన్‌కి దుమ్ము, ధూళితో నిండి ఉంటుంది. అలాంటప్పుడు ఏం చేయాలంటే..

చాలా మంది ఇళ్లలో నేల బానే ఉంటుంది. ఫ్యాన్ మాత్రమే దుమ్ము పట్టి ఉంటుంది. అయితే,ఫ్యాన్‌ని కచ్చితంగా క్లీన్ చేయాలి. లేకపోతే ఇంట్లోనే మొత్తం దుమ్ము పడుతుంది. అలా కాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. నెలకోసారి క్లీనింగ్.. మనం ప్రతిరోజు ఇంటిని క్లీన్ చేస్తాం. అయితే, వారానికి ఓసారైనా దుప్పట్లని క్లీన్ చేస్తారు. ఫ్యాన్స్‌ని మాత్రం మర్చిపోతారు. అలా కాకుండా కనీసం నెలకోసారైనా ఫ్యాన్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల పట్టిన దుమ్ము పోతుంది. చక్కగా కనిపిస్తుంది. చీపురుతోనే.. అందరూ కూడా రోజు ఇంటిని ఊడుస్తారు. అయితే, వారానికి ఓ సారైనా అదే చీపురుతో దుమ్ముని దుల పండి. ప్రతి రూమ్‌ని క్లీన్ చేసినప్పుడు ఇలా ఫ్యాన్‌ని కూడా క్లీన్ చేయండి. ఇంటి పై కప్పు క్లీన్ చేయడం.. అందరరూ ఇంటిని క్లీన్ చేస్తారు. కానీ, పైకప్పుని క్లీన్ చేయరు. దీని వల్ల ఫ్యాన్‌పై కూడా దుమ్ము పేరుకుపోతుంది. అలా కాకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు పై కప్పుని క్లీన్ చేయండి. కర్టెన్స్ వాడడం.. అయితే, ముందుగా ఇంట్లోకి దుమ్ము రాకుండా చూడండి. దీని వల్ల ఫ్యాన్స్‌పై త్వరగా దుమ్ము పడుతుంది. ముఖ్యంగా, మెయిన్ డోర్, కిటికీలు, తలుపులు మూసి ఉంచండి. వీలు కాకపోతే కర్టెన్స్ వాడండి. దీని వల్ల ఇంట్లోకి దుమ్ము రాకుండా ఉంటుంది. నీటితో తుడవడం.. దుమ్ము మొత్తం దులిపాక ఓ సారి తడిగుడ్డతో తుడవడం, నీరు చల్లి తుడవండి. ఆ తర్వాత పూర్తిగా ఆరిపోయేలా చూడండి. కొద్దిగా కూడా నీరు ఉండొద్దు. అదే విధంగా, తుడిచేటప్పుడు ముందుగా పవర్ ఆఫ్ చేస్తే మంచిదని గుర్తుపెట్టుకోండి.

# ఇలా స్టౌ బర్నర్స్ క్లీన్ చేస్తే మంట పెద్దగా వస్తుంది..

స్టౌ మురికిగా ఉంటే చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది. వంటలు చేసినప్పుడు నూనె పడి జిడ్డుగా మారుతుంది. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించి కొత్తగా మెరిపించొచ్చు. అవేంటో చూద్దాం. కిచెన్‌లో ఉండే ముఖ్య వస్తువుల్లో స్టౌ ఒకటి. స్టౌ ఒక్కదాన్ని నీట్‌గా ఉంచితే కిచెన్ మొత్తం క్లీన్‌గా అనిపిస్తుంది. అందుకే ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. కానీ, ఎంత క్లీన్ చేసినా కొన్ని సార్లు స్టౌ జిడ్డుగా ఉంటుంది. అలాంటప్పుడు స్టౌని నీట్‌గా ఎలా క్లీన్ చేయాలో ఇప్పుడు చూద్దాం..కావాల్సిన వస్తువులు..

సబ్బు నీరు, పాత గుడ్డ లేదా స్పాంజ్... ముందుగా స్టౌ పై ఉండే బర్నర్స్, ప్లేట్స్ తీయండి. మూలల్లో ఏవైనా అవశేషాలు ఉంటే క్లీన్ చేయండి. అయితే ఎక్కువగా స్క్రబ్ చేయడానికి గీస్తే మరకలు, గీతలు పడతాయి. కాబట్టి, సోప్ వేసి కాసేపు నానబెట్టండి.

అయితే క్లీన్ చేసేటప్పుడు బర్నర్న్ హెూల్స్ మూసిపోకుండా చూడండి. ఒకవేళ మూసి పోతే బ్రష్‌తో క్లీన్ చేయడం మంచిది. ఎందుకంటే బర్నర్స్ క్లీన్ చేయకపోతే మంట సరిగ్గా రాకపోవడమే కాదు, ప్రమాదం కూడా.

బర్నర్స్ క్లీన్ చేయడం.. ఇక బర్నర్స్ క్లీన్ చేయడంలో అమ్మోనియా బాగా పనిచేస్తుంది. అందుకోసం అమ్మోనియా కొని ఓ జిప్‌లాక్ బ్యాగ్‌లో రాత్రిపూట బర్నర్స్ అందులో ఉంచి మరుసటి రోజు క్లీన్ చేస్తే బర్నర్స్ బాగా క్లీన్ అవుతాయి.

ఇక స్పాంజిని సోప్ వాటర్‌లో ముంచి స్టౌ ని రాయండి. స్పాంజితో రుద్దండి. ఇలా చేయడం వల్ల నూనె మరకలు, జిడ్డు మరకలు పోతాయి. ఇలా పూర్తి మరకలు పోయాయనుకోగానే మరో స్పాంజి, తడి గుడ్డతో నీట్‌గా తుడవండి. ఇలా చేస్తే చాలు స్టౌ నీట్‌గా అయిపోతుంది. అయితే, ఎక్కువ రోజులు గ్యాస్‌ని క్లీన్ చేయకుండా ఉండొద్దు. కనీసం వారానికి ఓ సారైనా, పది రోజులకి ఓసారైనా క్లీన్ చేయాలి. లేకపోతే ఎక్కువ రోజులు అలానే ఉంటే మరకలు మొండిగా మారి అస్సలు వదలవు. కాబట్టి, ఎప్పటికప్పుడు గ్యాస్‌ని నీట్‌గా క్లీన్ చేయండి.







# అమ్మాయిల దగ్గర కచ్చితంగా ఉండాల్సిన డ్రెస్సెస్ ఇవే..









ఏ అకేషన్ అయినా.. ట్రెండీగా కనిపించాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. ఈ టిప్స్‌తో ఫ్యాషన్‌గా కూడా కనిపిస్తారు. మరి ఆ టిప్స్ ఏంటో తెలుసుకోండి. అమ్మాయిల దగ్గర కచ్చితంగా ఉండాల్సిన డ్రెస్సెస్ ఇవే.. సందర్భాన్ని బట్టి డ్రెసెస్ ఎంచుకోవడం కాస్తా కష్టమైన పనే. ఒక్కో సందర్భాన్ని బట్టి. ఒక్కో డ్రెస్ సెలక్ట్ చేసుకోవాలి. డేట్ నైట్, ట్రిప్స్, ఫంక్షన్స్ ఇలా ఎన్నో సందర్భాలు ఉంటాయి. వాటన్నింటికీ ఒకటే డ్రెస్ వేసుకెళ్ళలేం. సో.. అకేషన్‌ని బట్టి, డ్రెస్సెస్ వేసుకోండి. అందుకోసం కొన్ని ఫ్యాషన్ మెళకువలు పాటించాలి. కొన్ని డ్రెస్సెస్ వార్డ్‌రోమ్‌లో కచ్చితంగా ఉండాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

క్యాజువల్ వేర్.. క్యాజువల్ షర్ట్, టాప్, ట్యూనిక్‌తో మ్యాచింగ్ ప్యాంట్స్ కూడా వేసుకోవచ్చు. వీటికి లూజ్‌గా ఉండే షర్ట్స్ బెస్ట్ కాంబినేషన్. వీటి వల్ల మీరు ఫ్యాషన్‌గా కనిపించడమే కాకుండా, కంఫర్ట్‌గా కూడా ఫీల్ అవుతారు. టీ షర్ట్స్, షార్ట్స్ వీటిని ఏ టైమ్‌లో అయినా హ్యాపీగా వేసుకోవచ్చు టీ షర్ట్స్, షార్ట్స్ కంఫర్ట్‌తో పాటు స్టైలిష్ లుక్‌ని కూడా అందిస్తాయి. డెనిమ్ షార్ట్స్, కలర్ ఫుల్ టీ షర్ట్స్ ఇప్పుడు ఫుల్ ట్రెండింగ్‌లో ఉన్నాయి.

మ్యాక్సీ డ్రెస్సెస్.. మ్యాక్సీ డ్రెస్సెస్ కూడా చాలా కంఫర్ట్ డ్రెస్సెస్ అని చెప్పొచ్చు. షాపింగ్, ట్రిప్‌కి వెళ్ళినప్పుడు వీటిని హ్యాపీగా వేసుకోవచ్చు. ఈ డ్రెస్సెస్ స్లీవ్ లెస్ అయినా, స్ట్రాప్ లెస్ అయినా, స్లీవ్స్ అయితే చాలా కంఫర్ట్‌గా ఉంటాయి. ఇవి నార్మల్ జ్యువెలరీతో చాలా బాగా సెట్ అయిపోతాయి.

సన్ డ్రెస్సెస్.. ఇవి ఈజీగా, స్టైలిష్‌గా కూడా ఉంటాయి. ఇలా ప్రింటెడ్ స్లీవ్ డ్రెస్సెస్. వేడిగా ఉన్నప్పుడు హ్యాపీగా వేసుకోవచ్చు. ఇందులో ఫుల్ లెంథ్, నీ లెంథ్, మోకాళ్ళ కిందకి ఇలా చాలా రకాల్లో ఉంటాయి. ఇవి ఇప్పుడు ఫుల్ ట్రెండింగ్ డ్రెస్సెస్ అని చెప్పొచ్చు.

జంప్ సూట్..ఇవి సాధారణ బట్టలే. అయితే, మాల్‌కి వెళ్ళడం, సినిమాలు, బయటకి వెళ్ళినప్పుడు వీటిని వేసుకోవచ్చు. డెనిమ్ జంప్ సూట్ బావుంటుంది. వీటికి లైట్ వెయిట్ జ్యూవెలరీ, నార్మల్ ఫుట్ వేర్ చాలా బావుంటుంది. అంతేకాకుండా, వీటిని మీ కలర్‌కి నప్పేవి సెలక్ట్ చేసుకోండి.



ఉదయం న్యూస్

# మహిళా ఆర్థిక స్వావలంబన పై కాంగ్రెస్ షాదీ ముబారక్, CMRF చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మహిళలంతా ఆర్థిక స్వావలంబన సాధించాలని, తదనుగుణంగానే ప్రభుత్వం మహిళా భాగస్వామ్యంతో అనేక పనులు చేపట్టిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసే కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారుఈ సందర్భంగా 34 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు,. 35 మంది ముఖ్యమంత్రి సహాయనిది లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఐదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న జయంతో ముందుకెళుతుందని చెప్పారు.మహిళలంతా ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని... ఇందులో భాగంగానే పాఠశాల విద్యార్థులకు డ్రస్సులను కుట్టే పనులను మహిళలకు అప్పజెప్పడం,RTC% బస్సులలో ఉచిత ప్రయాణం చేపట్టడం.మహిళా సంఘాల మహిళల భాగస్వామ్యంతో RTC బస్సులను కొనుగోలు చేయడం వరి ధాన్యం కొనుగోలులో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం విద్యార్థులకు మధ్యాహ్న భోజన ఏర్పాటులో మహిళలకే తొలి ప్రాధాన్యం ఇవ్వడం లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఎస్సీ కాలనీలో బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి, మేఘా రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ పక్కా ఇల్లు నిర్మాణమే లక్ష్యంగా ముందుకెళుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఖిల్లా ఘనపురం మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన సిసి రోడ్ల నిర్మాణాలకు, డ్రైనేజీల నిర్మాణాలకు, %దీ% రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు, భూమి పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమానాజీపేట గ్రామంలో మానాజి పేట గ్రామం నుంచి ఉప్పరపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి %జ==% నిధుల నుంచి మంజూరైన రెండు కోట్ల రూపాయల పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. మానాజి పేట గ్రామం నుంచి శాపూర్ గ్రామానికి %జ==% నిధుల నుంచి 1 కోటి యాభై లక్షలతో బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.మానజిపేట గ్రామంలోని %ాజ% కాలనీలో %ఎితీతీ ంఎజూ, ఎస్త్రఅతీవస్త్రం% నిధుల నుంచి20 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి డ్రైనేజీల. నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.మల్కాపురం గ్రామంలో %ఎితీతీ, ంఎజూ% నిధుల నుంచి 7,50,000 రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. షాపూర్ గ్రామంలో %ఎితీతీ, ంఎజూ% 45 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీల నిర్మాణానికి సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.పర్వతాపురం గ్రామంలో %ఎితీతీ, ంఎజూ% నిధులు 10 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డుకు డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మామిడి మాడ గ్రామంలో %ఎితీతీ, ంఎజూ, ఎస్త్రఅతీవస్త్రం% నిధులు 20 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీలకు సిసి రోడ్లకు భూమి పూజ చేశారు.సల్కేలాపురం గ్రామం నుంచి నాగర్ కర్నూల్ శివారు గౌరారం వెళ్లే బీటి రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 25 లక్షలతో నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు. %జ==% నిధులు రెండు కోట్లతో సల్కేలాపురం నుంచి చేగుట్ట %దీ% రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సల్కేలాపురం గ్రామంలో %ఎితీతీ ంఎజూ% నిధులు పదిహేను లక్షలతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణ లకు శంకుస్థాపనలు చేశారు. అప్పారెడ్డి పల్లి గ్రామంలో %జూఘ% రోడ్డు నుంచి అప్పారెడ్డిపల్లి గ్రామం వరకు బీటి రోడ్డు నిర్మాణానికి%ఎితీతీ% నిధులు 85 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు. అప్పారెడ్డిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు, సిసి రోడ్ల నిర్మాణానికి %ఎితీతీ ంఎజూ, ఎస్త్రఅతీవస్త్రం% నిధులు 15 లక్షలతో చేపట్టే పనులను ప్రారంభించారు. మల్కుమియన్ పల్లి గ్రామంలో %జదీఖీ% నిధులు 5 లక్షలతో నిర్మించే మహిళా సంఘ భవన నిర్మాణానికి, %జ== ాజూ% నిధులు 10 లక్షలతో చేపట్టే డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు అల్లమాయపల్లి గ్రామంలో %జ== ాజూ% నిధులు 10 లక్షలతో చేపట్టే డ్రైనేజీల నిర్మాణానికి, %ాజౖణ% అల్లమాయపల్లి గ్రామం వరకు %దీ% రోడ్డు నిర్మాణానికి %వీ==% నిధుల నుంచి 65 లక్షలతో చేపట్టే పనులను ప్రారంభించారు.తిరుమలాయపల్లి గ్రామంలో డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణానికి %ఎితీతీ, ంఎజూ, ఎస్త్రఅ-తీవస్త్రం% నిధులు 10 లక్షల 50 వేల వ్యయంతో చేపట్టిన పనులకు శంకుస్థాపనలు చేశారు.

వెంకటంపల్లి నుంచి మొగుళ్ళకుంట తండా వరకు %ర ంఒట% నిధుల ద్వారా మంజూరైన 1 కోటి 10లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల %దిూా% పాలనలో గ్రామీణ రహదారులు, ఎస్సీ కాలనీల అభివృద్ధిని ఏ కోశానా పట్టించుకోలేదని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలలోని ఎస్సీ కాలనీలా అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# అన్నదాన కార్యక్రమాం

**ఉదయం న్యూస్ అహోబిలం**




ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ప్రధానార్చకులు కిడాంబి వేణుగోపాల్ స్వామి కుమారుడు కీడాంబి మధుసూధన్ స్వామి వివాహ వార్షికోత్సవం, స్వర్గీయ అర్చకులు కృష్ణమాచారి వర్ధంతి సందర్భంగా సుమారు రెండు వందల మంది విద్యార్థిని, విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం సత్యాలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ రామ్ దంపతులు...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



కర్నూల్ ఎయిర్పోర్ట్ ను అభివృద్ధి చేయాలని అలాగే ఆళ్లగడ్డ ప్రాంతంలో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గారిని కోరిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు....కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గారు సానుకూలంగా స్పందించి ఆళ్లగడ్డ ప్రాంతంలో ఇండస్ట్రీస్ కు సహకరిస్తామని తెలిపిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గారు...

# మండల స్థాయి క్యారమ్ బోర్డ్ టోర్నమెంట్ కార్యక్రమం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**




చాగలమరి గ్రామంలోని కట్టమీద స్వామి దర్గా దగ్గర ఈనెల 15వ తేదీ నుంచి క్యారమ్ బోర్డు టోర్నమెంట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని

మొదటి బహుమతిగా 5,000/-, ను ముల్లా దాదా పీర్ ముస్లిం,ఎన్ గౌస్ మొహిద్దిన్, ఎం ఇర్షాద్, ఏఇర్షాద్ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు,మరియు రెండవ బహుమతిగా 2,000/- కె. ఇంతియాజ్, హిమాం హుస్సేన్

గోల్డ్ స్మిత్ అధ్యక్షులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇందులో పాల్గొనాలనుకునేవారు 200/- రూపాయలు ను ఎంట్రీ ఫీజు ఈ నెల 14 వ తేదీ లోగ కట్టి వారి పేర్లు నమోదు చేపించుకోవాలని తెలిపారు. క్యారమ్ బోర్డు పోటీలలో 4 బోర్డు లకు గాను 25 పాయింట్ లు లేనిచో టాప్ వేసి విన్నర్ ను చేయబడుతుంది అని, ఎంపర్లచే తుది నిర్ణయం తీసుకోబడుతుందని తెలియజేయడం జరిగింది.

# కూటమి ప్రభుత్వాన్ని విమర్శించిన వైసీపీ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండలంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర స్వగృహంలో తెలుగుదేశం పార్టీ పత్తికొండ శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం రోజున కర్నూల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు సమక్షంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ప్రజల కోసం 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గాలేనందున ప్రజలకు ఇచ్చిన హామీలను కాస్తా జాప్యం చేయడం జరిగినందని,రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్రంలో సంపద సృష్టించిన తర్వాత రాష్ట్ర ప్రజలకు ఉపాధి చూపించిన తరువాత రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారని, అందుకోసం రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్గం సమావేశం ఏర్పరచుకున్న తర్వాత చర్చలు జరిపి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారని,ఇప్పటికే మూడు పథకాలను అమలు చేయడం జరిగిందని,అందులో ఒకటి రాష్ట్రంలో అర్హులైన పింఛన్ దారులకు ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్లను పంపిణి చేస్తున్నారని,గత ప్రభుత్వంలో మూడు వేల పింఛను అందిస్తామని చెప్పిన వైస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తామని చెప్పి ఏడాదికి 2250 రూపాయలు లాగ ఐదేళ్లకు 250 రూపాయలు చొప్పున కొసరు కొసరు పెంచి రాష్ట్రంలోని పింఛనుదారులకు ముష్టి వేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత గత వైస్సార్సీపీ ప్రభుత్వందేనని వారు తెలియజేశారు. రాష్ట్రములో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని అర్హులైన పింఛను దారులకు ఒకేసారి నాలుగు నెలల పింఛన్ అందజేసి ఏకంగా వృద్ధాప్య,వితంతు, వికలాంగులకు అందించిన ఏకైక ప్రభుత్వం ఎన్డియే కూటమి ప్రభుత్వానిదేనని తెలియజేసి రాబోయే కాలంలో రాష్ట్ర ప్రజలకు ఇంత కంటే మంచి రోజులు వస్తాయని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపడుతూ,గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లకు మరమ్మతులు చేస్తూ,రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు సకాలంలో జీతం వేస్తూ ఉద్యోగుల కన్నీటి కష్టాలను తీరుస్తున్న కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలకు పునాధులు వేస్తున్న ప్రభుత్వాన్ని చూసి ఒరవలేక ప్రతిపక్ష పార్టీ వైస్సార్సీపీ నాయకులు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే ముందు వారు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకుని మా కూటమి ప్రభుత్వాన్ని విమర్శించాలని వైస్సార్సీపీ నాయకులకు

తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో

టీడీపీ రాష్ట్ర నాయకులు తిమ్మయ్య చౌదరి,ఎర్రగుడి వెంకట స్వామి,గిరిగేట్ల లింగయ్య,తుగ్గలి సర్పంచు రవి,జొన్నగిరి గ్రామ సర్పంచ్ ఓబులేసు,మైనారిటీ నాయకులు అల్లా బకాష్,టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దానిమ్మ రసం దేనికి మంచిది?

**ఉదయం న్యూస్**



దానిమ్మ రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు క్యాన్సర్ నివారణ నుండి మెరుగైన గుండె ఆరోగ్యం వరకు ఉంటాయి.యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటుందిఅత్యంత కీలకమైన దానిమ్మ జ్యూస్‌లో ఒకటైన దానిమ్మపండులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మరియు యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి క్యాన్సర్ మరియు ఇతర పరిస్థితులను నివారించడంలో సహాయపడతాయని డైటీషియన్ స్వాతి చెప్పారు . అడ్వాన్స్‌డ్ బయోమెడికల్ రీసెర్చ్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం దానిమ్మ రసం “ఆక్సీకరణ ఒత్తిడి, ఫ్రీ రాడికల్స్ మరియు లిపిడ్ పెరాక్సిడేషన్”ని తగ్గించగలదని కనుగొంది. ఇది కణాల పెరుగుదలను నిరోధించగలదని మరియు యాంటీకార్సినోజెనిక్ ప్రభావాలను కలిగి ఉంటుందని కూడా కనుగొనబడింది. గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుందిమీరు హార్ట్ పేషెంట్ అయితే దానిమ్మ రసం మీకు మంచిదా? అవును, దానిమ్మ రసాన్ని మితంగా తాగడం వల్ల గుండె జబ్బులు రాకుండా ఉంటాయి . ఇందులో గుండె ఆరోగ్యానికి సహాయపడే పాలీఫెనోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. 2017 ఫైటోథెరపీ రీసెర్చ్ దానిమ్మ రసం తాగడం వల్ల గుండె జబ్బుల లక్షణం అయిన ఛాతీ నొప్పి యొక్క ఫ్రీక్వెన్సీ మరియు తీవ్రతను తగ్గించవచ్చని కనుగొన్నారు. మీరు ఆశ్చర్యపోతున్నారా, దానిమ్మ రసం ధమనులను శుభ్రం చేస్తుందా, అవును, అది చేస్తుంది.రోగనిరోధక శక్తిని పెంచుతుంది మీరు తరచుగా ఇన్ఫెక్షన్లను అభివృద్ధి చేస్తున్నారా? మీరు తరచుగా అనారోగ్యానికి గురవుతున్నారా? మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడం ద్వారా ఈ సమస్యలతో పోరాడటానికి దానిమ్మ మీకు సహాయపడుతుంది . యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది మరియు వ్యాధులను దూరం చేస్తుంది. ఎల్సెవియర్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం , కోవిడ్ 19 రోగులలో దానిమ్మ రసం యొక్క ప్రభావాన్ని గమనించింది. రసం తాపజనక స్థితిని మరియు %జదీజ% ఫలితాలను మెరుగుపరిచినట్లు గమనించబడింది.సంతానోత్పత్తిని మెరుగుపరుస్తుందిదానిమ్మపండ్లు ఆరోగ్యకరమైన సెక్స్ డ్రైవ్‌ను ప్రేరేపిస్తాయి మరియు గర్భధారణకు అవసరమైన ఫోలిక్ యాసిడ్ ఉత్పత్తికి సహాయపడతాయని మీకు తెలుసా? గర్భం దాల్చడానికి ప్రయత్నిస్తున్న స్త్రీలకు దానిమ్మ రసం యొక్క ఉత్తమ ప్రయోజనాల్లో ఇది ఒకటి . ఇది గర్భాశయానికి రక్త ప్రవాహాన్ని

పెంచడంలో మరియు గర్భాశయ లైనింగ్‌ను ప్రోత్సహించడంలో సహాయపడే యాంటీఆక్సిడెంట్‌లను కూడా కలిగి ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన గర్భధారణకు ముఖ్యమైనది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-ఎండోక్రినాలజీ అండ్ మెటబాలిజంలో ప్రచురించబడిన ఒక అధ్యయనం , దానిమ్మ రసం తాగడం వల్ల గర్భధారణ సమస్యలను తగ్గించవచ్చని సూచించింది.

# తక్కువ పెట్టుబడిఅధిక దిగుబడులపై రైతన్నలకు అవగాహన

**సేంద్రియ ఎరువులు- రైతుకు నేస్తాలు**

**ఆళ్లగడ్డ ఉదయం న్యూస్:**



సేంద్రియ ఎరువులు రైతన్నలకు నేస్తాలని తద్వారా అధిక పంటల దిగుబడి పెంచడానికి రైతన్నలు సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చుని వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్, ఏ ఎన్. వినీత్ లు అన్నారు. బుధవారం నంద్యాల జిల్లా మహానంది మండలం నంది పల్లె గ్రామంలో వినూత్న ఆగ్రోటిక్ఎల్. ఎల్.పిఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులపై క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించారు. పంటల సాగు విషయంలో రైతులు అనేక సమస్యలను కంపెనీ ప్రతినిధులతో సంప్రదించారు. పంటల తెగుళ్లు తట్టుకుని అధిక దిగుబడి సాధించింది వినూత్న అగ్రి టెక్ ఎల్.ఎల్. పి వారి ఉత్పత్తులైన సేంద్రియ ఎరువులనురైతు సోదరులు వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా “యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృథ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. “వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి.” సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై “రైతు అవగాహన సదస్సు “ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించాలి:

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



విద్యార్థులు దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని ఉపాధ్యాయుల గుర్తించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.

నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన హస్తకళ మేళ, సైన్స్ ఎగ్జిబిషన్ ను కలెక్టర్ బుధవారం సందర్శించారు.

కస్తూరిబా బాలికల పాఠశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులు తయారుచేసిన వివిధ కళాకృతులను పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు అందమైన వస్తువులను స్వతహాగా తయారు చేస్తున్నారని, ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ మేళాను సందర్శించాలని సూచించారు. విద్యార్థుల్లో ఎంతో కళా నైపుణ్యం బాగుందని, దాన్ని వెలికి తీయాలని అన్నారు. ప్రజలు ఈ మేళాను సందర్శించి అందమైన ఆకట్టుకునే కళాకృతులను కొనుగోలు చేయవచ్చని సూచించారు. ఈ మేళాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# రండి బాబూ రండి.. ఆర్టీసీ బస్సు ఎక్కండి

## పైరసీ సినిమాలు చూడండి..?

**విజయవాడ..పలాస ఉదయం న్యూస్**

ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో తండేల్ సినిమా ప్రదర్శన. అడ్డు అదుపు లేని ఆర్టీసీ అద్దె బస్సులు కేవలం బస్సుల్లో మాత్రమే తండేల్ సినిమా ప్రదర్శన వార్త బయటకు రాస్తే కేసులు నమోదు చేస్తున్న ఆర్టీసీ డీఎంలు.
గతంలో బాపట్ల జిల్లాలో ఏకంగా జర్నలిస్ట్ పై కేసు నమోదు చేయాలని ఆర్టీసీ అద్దె బస్సుల వారికి డీఎం సూచన.రెండో సారి బస్సుల్లో ప్రదర్శన, నిద్ర వ్యవస్థలో




ఏపీఎస్ ఆర్టీసీ మరియు చైర్మన్ కొనకళ్ళ నారాయణ. మరోసారి ఆర్టీసీ బస్సుల్లో తండేల్ సినిమా పైరసీ వెర్షన్ ప్రదర్శన, విశాఖ నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ఏపీ ఆర్టీసీ బస్సులో ఘటన.పైరసీని అరికట్టేలా చర్యలు తీసుకోవాలంటూ ఏపీ మంత్రి కొనకళ్ల నారాయణను కోరిన నిర్మాత బన్నీ వాసు.రెండు రోజులు క్రిందట పలాస నుంచీ విజయవాడ వచ్చే పలాస డిపో ఏపీఎస్ ఆర్టీసీ అద్దె బస్సులో ప్రదర్శించినట్టు గుర్తించారు.
అడ్డు అదుపు లేని ఆర్టీసీ అద్దె బస్సులు ప్రశ్నిస్తే జర్నలిస్ట్ పై గతంలో కేసులు, ఏకంగా అద్దె బస్సుల వారితో దొంగ కేసులు పెట్టిస్తు, జర్నలిస్ట్ కాళ్ళ బేరానికి రావాల్సిందే అంటున్న ఆర్టీసీ డీఎంలు.అటు తండేల్ సినిమా బృందం కూడా దీనిపై సీరియస్ గా ఉంది.

# బీటలు వారుతున్న పులివెందుల మున్సిపల్ కౌన్సిల్ ?

**మొదలైన టిడిపి ఆపరేషన్ పులివెందుల మున్సిపాలిటీ.!!**

**టిడిపి నాయకుల టచ్ లో 17 మంది కౌన్సిలర్లు.!!?**

**నిన్న షాహిదా నేడు రంగనాయకులు మరి రేపు ?**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



వైయస్ కుటుంబానికి పులివెందుల కంచుకోట అని చెప్పడంలో అతిశయోక్తి లేదు ఎందుకంటే దశాబ్దాల కాలం నుంచి వైఎస్ కుటుంబానికి పులివెందుల ప్రజలు అంతగా ఆదరిస్తున్నారు. ఓటమి ఎరుగని కుటుంబంగా పులివెందుల ఎమ్మెల్యే సీటుతో పాటు ,మున్సిపాలిటీని వైఎస్ కుటుంబం కైవసం చేసుకుంటూ వస్తుంది . అయితే ఆ కోటకు నేడు బీటలు వారుతున్నాయి అనడంలో కూడా అతిశక్తి లేదని పలువురు పేర్కొంటున్నారు. మున్సిపాలిటీని కైవసం చేసుకోవడమే ధ్యేయంగా పులివెందుల టిడిపి నాయకులు పావులు కదుపుతున్నారు .చాప కింద నీరుల ఒక్కొక్కరిని టిడిపిలో చేర్చుకుంటూ కౌన్సిలర్లను తమ దారిలోకి తెచ్చుకుంటున్నారు. ఇదే కోవలో మరో 15 మంది కౌన్సిలర్లు టిడిపిలో చేరుతున్నారన్న వార్తలు పట్టణంలో దావనంలా వ్యాపించాయి. ఇప్పటికే పులివెందుల టిడిపి నాయకులకు కౌన్సిలర్లు టచ్ లో ఉన్నారని ఒకరిని మించి మరొకరు టిడిపిలో చేరేందుకు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నట్టు కూడా సమాచారం అయితే కౌన్సిలర్లను కాపాడుకోవడం కోసం వైఎస్ఆర్సిపి నాయకులు కూడా తీవ్ర ప్రయత్నాలను చేస్తున్నట్లు సమాచారం. కౌన్సిలర్లు తమ చేతి నుంచి జారిపోకుండా మున్సిపాలిటీ కూడా జారిపోతే వైయస్ కుటుంబ ప్రాబల్యం తగ్గుతుందన్న అనుమానంతో మున్సిపాలిటీని టిడిపి చేతికి వెళ్లకుండా చేయడమే ధ్యేయంగా వైసిపి నాయకులు కూడా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం . అయితే పులివెందుల మున్సిపాలిటీని తప్పకుండా టిడిపి కైవసం చేసుకుంటుందని అందుకు తగ్గట్లుగా పులివెందులలోని టిడిపి నాయకులు పావులు కదుపుతూ ఉన్నట్లు సమాచారం వైసిపి చేతిలో నుంచి జారిపోవడం ఖాయమని కొంతమంది పేర్కొంటున్నారు . వైసీపీలోని కౌన్సిలర్లు టిడిపిలోకి వెళ్లడానికి ప్రధాన కారణాలు కూడా ఆయా అవార్డుల్లో వారికి ప్రాబల్యం లేకపోవడమేనని కౌన్సిలర్లు పేర్కొంటున్నారు కౌన్సిలర్లకు ఆయా అవార్డులలో కొంతమంది వైసీపీ నాయకులు ఎటువంటి ప్రాముఖ్యతను ఇవ్వకపోగా వారిని చాలా చులకనగా చూస్తున్నారన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి . కొంతమంది కౌన్సిలర్లకు ఎటువంటి వర్కులు కూడా ఇవ్వకుండా కేవలం ఆయా వార్డులలోని వైసీపీ ముఖ్య నాయకులు మాత్రమే తీసుకొని డబ్బులు సంపాదించుకుంటున్నారని కౌన్సిలర్లకు ఎటువంటి ఆదాయం మార్గాలు లేవని మరికొంతమంది కౌన్సిలర్లు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా పులివెందుల మున్సిపాలిటీని టిడిపి కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో కౌన్సిలర్లను ఒక్కొక్కరిని తమ వైపు తిప్పుకుంటుందని ప్రజలు పేర్కొంటున్నారు .బుజ్జగింపు చర్యల్లో వైసిపి నాయకులు:ు-తమ చేతి నుంచి పులివెందుల మున్సిపాలిటీ జారిపోకుండా ఉండేందుకు కూడా పులివెందుల వైకాపా నాయకులు వారి వద్ద ఉన్నటువంటి కౌన్సిలర్లను బుజ్జగింపు ప్రయత్నాలను చేస్తున్నట్లు సమాచారం. టిడిపి నాయకులు ఇచ్చేటువంటి హామిలు తాము ఇస్తామని తమ వద్ద నుంచి వెళ్ళిపోకుండా ఉండాలని కౌన్సిలర్లకు సూచనలు సలహాలు ఇస్తున్నట్లు సమాచారం. ఇంకొంతమంది మునిసిపాలిటీ వైసీపీ నాయకులకు కౌన్సిలర్లు టిడిపిలోకి వెళ్లకుండా ఉంటే వచ్చే మున్సిపల్ ఎలక్షన్లలో కూడా తమకే సీటును కేటాయిస్తామని హామీ కూడా కౌన్సిలర్లకు ఇస్తున్నట్లు సమాచారం.

## కౌలు రైతులకు సంక్షేమ, సమగ్ర చట్టం తీసుకురావాలి.

**కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి, బ్యాంకు రుణాలు ఇవ్వాలి. సీపీఐ,కౌలు రైతుసంఘం నాయకుల డిమాండ్.....**

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఫిబ్రవరి 12**



కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తూ, బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులకు సంక్షేమం కోసం సమగ్ర చట్టం తీసుకురావాలని సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసారావు, కౌలు రైతు సంఘం నాయకులు కోదండ, మహమ్మద్ లు డిమాండ్ చేశారు.
ఈసందర్భంగా సిపిఐ,ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ ఏ.ఎమ్.ప్రసాద్ రాజు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని వెంటనే తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలు రైతులకు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారని గుర్తు చేశారు. కోస్తా ప్రాంతాల్లో 80 నుండి 90%, రాయలసీమలో 60 శాతం, ఉత్తరాంధ్రలో 70% వ్యవసాయం కౌలు వ్యవసాయమే అనేది స్పష్టమవుతుందన్నారు. కౌలు రైతులకు బ్యాంకుల నుంచి ఎలాంటి రుణాలు కానీ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు కూడా ఇవ్వడం లేదన్నారు. తక్షణమే కౌలు రైతులని ప్రభుత్వం గుర్తించి కౌలు రైతుల సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. బ్యాంకులలో రుణాలు ఇచ్చి ప్రభుత్వము ద్వారా వచ్చే పథకాలు కూడా వర్తింప చేయాలని వారన్నారు. కౌలు గుర్తింపు కార్డు పొందలేని కౌలు రైతులకు కౌలు మిత్ర గ్రూపు ఏర్పాటు చేసి వడ్డీలేని పంట రుణాలు అందించాలన్నారు. భూమిలేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే 20 వేలు పెట్టుబడి సాయం అందించాలన్నారు. ఇటీవల కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులు,కౌలు రైతులకు తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు బాబు,బాషా, రమేషు, లక్ష్మయ్య, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త చదారాలు, దుర్గంధపు నీరు..

**ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు...**

**దుంబ్రిగుడ ఉదయం న్యూస్**



మండల కేంద్రం దుంబ్రిగూడ పై వీధిలో డ్రైనేజీల్లో చెత్త చెదారం తో పాటు మురుగునీరు చేరుకోవడంతో పలు దుర్వాసనలు వెదజల్లుతుండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చలికాలం పోయి వేసవికాలం ప్రారంభం కావడంతో డ్రైనేజీల్లో చెత్త చెదారం పేరుకుపోవడం వల్ల మురుగునీరు అక్కడ నిల్వ ఉండిపోవడం వల్ల దోమలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని, దీంతో మలేరియా డయోరియా టైఫాయిడ్ వంటి రోగుల బారిన పడే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ప్రతినిత్యం డ్రైనేజీల్లో పూడుకుపోయిన చెత్తాచెదారాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఎటువంటి మలేరియా డైయూరియా వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండొచ్చని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## రైతులందరూ తప్పనిసరి విశిష్ట సంఖ్య యూనిక్ కోడ్( యూసి )ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**పత్తికొండ నూర్ (ఉదయంన్యూస్)**



పత్తికొండ మండలంలోని రైతు సేవ కేంద్రం పత్తికొండ 2, మరియు రైతు సేవ కేంద్రం పత్తికొండ 3 జిల్లా వ్యవసాయ అధికారిని %శ్రా ా%వరలక్ష్మి సందర్శించడం జరిగినది రైతులకి గుర్తింపు సంఖ్య అయినటువంటి ఫార్మర్ రిజిస్ట్రేషన్ జరుగుతున్న ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా వ్యవసాయ అధికారి కర్నూల్ వారు మాట్లాడుతూ ప్రతి రైతుకి విశిష్ట సంఖ్య అయినా ఫార్మర్ యూనిక్ ఐడి తప్పనిసరి రిజిస్ట్రేషన్ చేయవలసిందిగా రైతు సేవ సిబ్బందికి ఆదేశించడం అయినది ఇందులో రైతులతో మాట్లాడుతూ పట్టా పొలం ఉన్నటువంటి ప్రతి ఒక్క రైతు ఫార్మర్ యూనిక్ నెంబర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాల్సిందిగా తెలియజేశారు అలాగే మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైనది ఈనెల 25వ అనగా25/02/2025 తేదీన ఆఖరి తేదీ కావున ప్రతి ఒక్క రైతుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసి చేయని వారికి కూడా తెలియజేసి వారికి కూడా రిజిస్ట్రేషన్ అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం అయినది ఈ కార్యక్రమంలో పత్తికొండ డివిజన్ సహాయ సంచాలకులు ఏ మోహన విజయ్ కుమార్ సార్ ఏ వెంకటరాముడు మండల వ్యవసాయ అధికారి పత్తికొండ అలాగే వ్యవసాయ విస్తరణ అధికారులు రియాజ్ మరియు శ్రీ నాథులు అలాగే రైతు సేవ కేంద్రం సిబ్బంది సావిత్రి రాధాబాయి రైతులు పాల్గొనడం జరిగినది పత్తికొండ మండలం లోని అన్ని రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న రైతు సేవ కేంద్రాలలో ప్రతి రైతు పట్టా పొలం ఉన్నవాళ్లు గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేసుకోవలెను ఆధార్ తో ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో యూనికోడ్ యు సి ని కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది
ప్రభుత్వం భూ యజమానులకు మాత్రమే ముందుగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ఎందుకనగా తొలత పిఎం కిసాన్ లబ్ధిదారులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్లు జారీ చేస్తారు ఆ తర్వాత మిగిలిన భూ యజమానులకు జారీ చేయనున్నారు దీనివలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పథకాలు పొందాలంటే భూ యజమానులు తప్పనిసరి ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో నమోదు కావాలని తెలియజేస్తున్నాము ప్రతి రైతుకు జారీ చేసే యూనిట్ ఐడీకి ఆయా రైతుల సీజన్లో పొందే సబ్సిడీలు రుణాలు పంట బీమా వంటి పథకాలు అనుసంధానం చేస్తారు ఇలా తయారైన ఫార్మర్ రిజిస్ట్రేషన్ యూనిక్ ఐడి ల్యాండ్ ఏపీ ఐ ఆధార్ బెస్ట్ అతంటికేషన్ మరియు పిఎం కిసాన్ వంటి డిజిటల్ అగ్రికల్చర్ ప్లాట్ ఫామ్ కు అనుసంధానం చేస్తారు

## ఏ ఎస్పి రోహిత్ కుమార్ చౌదరిని సన్మానించిన బీసీ సంఘం నాయకులు...

**తాడిపత్రి, ఫిబ్రవరి 12, (ఉదయం న్యూస్):**



తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరిని తాడిపత్రి బీసీ సంఘం నాయకులు బుధవారం పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బీసీ సంఘం నాయకులు టంగుటూరి వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ సేవసంఘం పట్టణ అధ్యక్షుడు బి. రామకృష్ణ, యు. చిన్న వెంకటసుబ్బయ్య, నబి రసూల్, హుస్సేన్ పీరా, గౌరవ అధ్యక్షులు బ్రహ్మయ్య ఆచారి, మద్దిలేటి, సోషల్ మీడియా రజాక్, దస్తగిరి, మస్తాన్, ఆనందరావు, బాబా ఫక్రుద్దీన్ , అందరూ కలిసి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బద్వేల్ లో సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం





**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి గౌరీ శంకర్ నగర్ లో వెలిసిన శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో వైభవంగా శ్రీ రమాదేవి సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం మహోత్సవం....స్వామి వారి వ్రత మహోత్సవంలో పాల్గొన్న పలువురు భక్తులు భక్తులకు ప్రత్యేక తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఆలయ కమిటీ సభ్యులు.

## త్వరలో మాజీమంత్రి హరీష్ రావు పాదయాత్ర:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



బీఆర్ఎస్ కీలక నేత మాజీమంత్రి హరీష్ రావు త్వరలో పాదయాత్ర చేయనున్నారు.
సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సంగమేశ్వర ఆలయం వద్ద హరీష్ పాదయాత్ర ప్రారంభించనున్నారు.ఆ ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టు ప్రాంతాల్లో వారం రోజులపాటు 130 కి. మీ పాదయాత్రకు సిద్ధమయ్యారు. ఆయా గ్రామాల్లో రోజుకో సభ నిర్వహిస్తారు కాగా చివరి రోజు సభకు కేసీఆర్ హాజరుకానున్నారు.

## సువర్ణభూమి ని నమ్మిన వాళ్లంతా నట్టేట మునిగినట్లే.?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




సువర్ణ భూమి పేరుతో కొంత కాలం కిందటి వరకూ టీవీల్లో వచ్చే ప్రకటనలు చూసి చాలా మంది ఆకర్షితులయ్యారు. కానీ ఇప్పుడు దాన్ని నమ్మిన వాళ్లు పట్టే మునిగారు. పెద్దగా విలువలేని భూముల్ని బైబ్యాక్ పేరుతో అంటగట్టి పెద్ద స్కామ్‌కు పాల్పడ్డారు.ఇప్పుడీ కేసు సీసీఎస్‌కు బదిలీ అయింది.లాభాలు ఆశ చూపిన సువర్ణ భూమి రిల్ సంస్థ కోట్లు వసూలు చేసింది.
స్థిరాస్థి వ్యాపారంలో పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్మించిన సువర్ణభూమి ఇన్‌ఫ్రా డెవలపర్స్ సంస్థ.. భారీ ఎత్తున ప్రచారం చేసి ఘరానా మోసానికి పాల్పడినట్లుగా పలు కేసులు నమోదయ్యాయి. బైబ్యాక్ ఇన్వెస్ట్‌మెంట్ పేరిట ఒక్కొక్కరి వద్ద నుంచి 30 లక్షల నుంచి రెండు కోట్ల వరకు స్వాహా చేసింది పెట్టుబడి పెట్టిన ఏడాదిన్నర తరువాత 24 శాతం లాభాలు ఇస్తామని ఆశ కల్పించి చివరికి చెల్లని చెక్కులు ఇచ్చింది.
గతేడాది డిసెంబర్‌లో సువర్ణభూమి ఎండీ శ్రీధర్, డైరెక్టర్ దీప్తిపై బాధితులు హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మూడేళ్ల నుంచి సువర్ణభూమి డైరెక్టర్లు మోసం చేస్తున్నారని, చెల్లని చెక్కులు ఇచ్చి వారి కార్యాలయల చుట్టూ తిప్పుతున్నారని బాధితులు కేసు పెట్టారు. ప్రముఖ సినీ హీరోలు సువర్ణ భూమిని ప్రమోట్ చేస్తుండడంతో నమ్మి మోసపోయామని,200 మంది బాధితులు ఉన్నామని, రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్ల మోసం జరిగిందని అంటున్నారు. సువర్ణ భూమి మోసాల చిట్టా పెద్దగా ఉండటంతో ఈ కేసును సీసీఎస్‌కు బదిలీ చేశారు.రియల్ ఎస్టేట్‌లో బైబ్యాక్ పేరుతో గుట్టుగా చేసిన మోసాల్లో సువర్ణభూమి సంస్థ చేసింది అతి పెద్దదిగా భావిస్తున్నారు.

## సొంత భూమి కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ - ఏవో కల్లూరి చంద్ర మోహన్ రెడ్డి.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేలు మండలం లోని కొంగలవీడు రైతు సేవా కేంద్రంలో , సొంత పొలం కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు కొరకు రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని తెలియచేయడం జరిగినది .రైతులు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే అన్ని పథకాలను పొందాలి అంటే రైతులు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసి చేసుకొని లబ్ది పొందాలి అన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం లబ్ది పొందాలి అంటే రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకొని విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలి అన్నారు.సొంత భూమి కలిగిన ప్రతి రైతు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. రైతుకు ఎన్ని గ్రామాల్లో పొలం ఉన్న ఎక్కడో, ఒక చోట మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకుంటే సరిపోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చీడ పీడలను పైన రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు

## రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి తెలియజేసారు.

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈ రోజు చాగలమర్రి మండలంలోని గొడిగనూరు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారు మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన
రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి తెలియజేసారు.
??రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం.??రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు:రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య.ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది.
భూ ఆధారిత పథకాలైన 1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.అన్నదాత సుఖీభవ3.పంటల భీమా 4.పంట రుణాలపై వడ్డీ రాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు, 7.సూక్ష్మసేద్యం పై రాయితీ,8.పంట రుణాలు9.పెట్టుబడి సాయం...... తదితర పథకాలు నేరుగా పొందే వీరు కలుగుతుంది. సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది.



# ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచి ఆకలి బాధలు తీర్చండి.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక బద్వేల్ పురపాలక సంఘ కార్యాలయం వద్ద బుధవారం బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపాలిటీ మేనేజర్ సుధీర్ గారికి వినతి పత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న123 నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీలలో ఇంజనీరింగ్ విభాగాలైన మంచినీటి నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, టౌన్ ప్లానింగ్ నిర్వహణ,పిట్టర్స్,మెకానిక్స్, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీసు నిర్వహణ, బిల్ కలెక్టర్స్, సూపర్వైజర్స్, వాచ్మెన్, తదితర విభాగాలకు చెందిన సుమారు 13,000 మంది కార్మికులు 20 నుండి 25 ఏళ్లుగా ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలందిస్తున్నారని వీరికి 2018 సంవత్సరం వరకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు సమానంగా జీతాలు చెల్లించారని ప్రస్తుతం పారిశుద్ధ్య కార్మికుల కంటే తక్కువ వేతనాలు చెల్లించడం సరైనది కాదని, ప్రస్తుతం వస్తున్న 13 వేల రూపాయల వేతనంతో పెరుగుతున్న నిత్యవసర సరుకులు ధరలు, ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, అనారోగ్య ఖర్చులు అధికమవడంతో దుర్భరమైన జీవనాన్ని అనుభవిస్తూన్నరని, రాత్రింబగలు ఎండ ,వానలను లెక్కచేయక ప్రమాదకర పనులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 36 తేదీ 01-03-2024 ప్రకారం వేతనాలు పెంచాలని, నిత్యం ప్రమాదకర పరిస్థితులలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రిస్కు అలవెన్స్ చెల్లించాలని, పనిచేసేందుకు అవసరమైన పనిముట్లు,కిట్లు, యూనిఫారం అందించాలని, అదనపు పనులు కేటాయించినప్పుడు టీఏ డీఏలు చెల్లించాలని, కాంట్రాక్ట్ వర్కర్స్ రెగ్యులైజేషన్ అండ్ యాక్ట్ 1970 ప్రకారం శాశ్వత స్వభావం కలిగి అత్యంత ప్రమాదకర విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, జీవో ఎం ఎస్ నెంబర్ 12 తేదీ

## జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్:

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం**



జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి వార్షిక మొబైలైజేషన్ లో భాగంగా ఈరోజు జిల్లాలోని సార్ధపూర్ బెటాలియన్ లో గల ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది.

వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న, అధికారులకు సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లోఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినదించారు.

ఈ శిక్షణలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ, సిఐలు, ఆర్ఐ లు, ఎస్సై లు ఆర్.ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతి చెందిన తులసమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి తల్లి గత రెండు వారాల క్రితం మృతి చెందింది, బుధవారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధి పంగ వాండ్ల వారి పల్లెలో మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి తల్లి వైకుంఠ సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొని మృతి చెందిన తులసమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్సీ డి,సి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ తో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు అనంతరం తులసమ్మ సేవలను వారు ఆకాంక్షిస్తూ...అనంతరం వారి కుటుంబ సభ్యులకు మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పోరాటాలతో నే మన చట్టాలు , హక్కులు కాపాడుకోవచ్చు,

**(అరకులోయ ఉదయం న్యూస్)**



ఈనెల 24 నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో ఆదివాసులకు 100% రిజర్వేషన్ నియామక చట్టం చేసి ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని గిరిజన ఆదివాసి అఖిలపక్ష ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు అరకు వేలి ఆదివాసి గిరిజన సంఘం కార్యాలయంలో ఆదివాసి ఐక్యపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలో సురేంద్ర అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ 1/70 చట్టం పరిరక్షణకై 11వ తేదీన జరిగిన రాష్ట్ర మన్యం బంద్ కు ఆదివాసి ప్రజానీకం ఉద్యోగ ఉపాధ్యాయులు కార్మికులు వర్తకులు ఆదివాసి శ్రేయోభిలాషులు ఆదివాసీ ప్రజా సంఘాలు రాష్ట్ర మన్యం బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆదివాసులు ఐక్య పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని 1/70 చట్టం పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటించడం హర్షణీయమన్నారు. 1/70 చట్టం పటిష్టంగా అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈనెల 24 తేదీ నుండి జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో 1/70 చట్టం పరిరక్షణకై చర్చించాలని ఆదివాసి ప్రాంతంలో 100% రిజర్వేషన్ నియామక చట్టం చేసి ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. అనంతగిరి మండలంలో చిట్టెంపాడు లో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం నవయుగ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన అనుమతులు తక్షణమే రద్దు చేయాలని అలాగే పాడేరు మెడికల్ కళాశాలలో 100% ఆదివాసులతో ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు.

# ఆలస్యంగా పూతకు వచ్చిన మామిడి చెట్లు

**మామిడి పంట పండే నా! రాయచోటి, ఫిబ్రవరి 12: (ఉదయం ప్రతినిధి)**



మామిడి ఈ ఏడాదైనా పంట పండి చేతికి అందేనా అని రైతులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. మామిడి పైనే తమ ఆశలన్నీ పెట్టుకున్నామని కరువు బారిన పడిన మామిడి రైతులు వాపోతున్నారు. గత రెండేళ్లుగా తీవ్రంగా మామిడి నష్టాలు మిగిల్చిందని ఈసారి అరకొరగా కురిసిన వర్షాలకు ఆలస్యంగా నైనా మామిడి చెట్లు పూతకు వచ్చాయి. ప్రస్తుతం 50 శాతం మేరకు చెట్లు పూత పూసాయి. దీంతో మోడు బారిన మామిడి రైతుల ఆశలు చిగురించాయి. పూతలు సాధారణంగా డిసెంబర్ మాసంలో వస్తుంటాయి. కానీ ఏడాది ప్రతికూల వాతావరణంతో పూతలు ఆలస్యంగా జనవరి చివరి మాసంలో వచ్చాయి. దీంతో దిగుబడి ఆలస్యం అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పలుమార్లు నవంబర్ ,డిసెంబర్ మాసాలలో చిరుజల్లులు కురవడంతో పిచికారి చేసిన మందులతో ఆలస్యంగా నైనా మామిడి చెట్లు పూతకు వచ్చాయి గత మూడేళ్లుగా మామిడి దిగుబడులు సక్రమంగా లేకుండా పోయా ని రైతులు అంటున్నారు. మామిడి డిసెంబర్ మాసంలో పూతలు వచ్చి ఫిబ్రవరి నెలకు పిందెసైజు కాయలు వచ్చి ఉండాలి. అలాంటిది ప్రస్తుతం పూత దశలోనే ఉంది. దీంతో కాయలు ఏప్రిల్ మాసం ఆఖరికి వచ్చే అవకాశాలు ఉన్నాయి. విజయవాడ చిత్తూరు తమిళనాడు తదితరు ప్రాంతాలకు చెందిన మామిడికాయలు మార్కెట్లోకి ముందుగానే వచ్చేస్తాయని రైల్వే కోడూరు , రాయచోటి రాజంపేట గుర్రంకొండ చిన్నమండెం మార్కెట్లకు మామిడికాయల డిమాండ్ ఉంటుందా లేదా అన్న సందేహం రైతులు వ్యాపారంలో వ్యక్తమవుతోంది రైల్వే కోడూరు, రాజంపేట, రాయచోటి ,చిన్నమండెం, లక్కిరెడ్డిపల్లె, చక్రాయిపేట, గుర్రంకొండ మండలాల్లో అత్యధికంగా మామిడి తోటలను రైతులు సాగు చేస్తున్నారు. ఈ సాగుకు ఎకరాకు 60 వేల వరకు ఖర్చు వస్తోందని, అన్ని అనుకూలిస్తే ఆదాయం రూ.లక్ష నుంచి లక్షన్నర వరకు ఉంటుందని రైతులు తెలిపారు. రకాన్ని బట్టి సంవత్సరానికి రెండు కాపుల దిగుబడి వస్తుంది. కడప ,ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ముందుగా వీరబల్లి, సుండుపల్లి, చిన్నమండెం ప్రాంతాల నుంచి మామిడి పూతలు వస్తుంటాయి. అయితే ఈ ఏడాది ఆలస్యం కావడంతో పీలేరు, దామలచెరువు, చిత్తూరు ప్రాంతాలలో ముందుగా డిసెంబర్ మాసంలోనే యధావిధి గానే పూతలు వచ్చాయి. ఈ ప్రాంతాలలో చెట్టుకు పిందెలు కూడా కాసాయి .ఖాదర్, పులిహోర, పోతాపురి ,నీలం ,మల్లిక, వేనిషా, మల్గూబ, నూనె పసందు, కాలేపాడు తో పాటు నాటు రకాలు, ఊరగాయ కాయల మామిడి రకాలను రైతులు సాగు చేస్తుంటారు. రైల్వే కోడూరు, దామలచెరువు పెద్ద మార్కెట్లతో పాటు మిగిలిన ప్రాంతాలలో ఉమ్మడి కడప చిత్తూరు రెండు జిల్లాల్లో సుమారు 100 వరకు మార్కెట్లు ఉన్నాయి. ఇక్కడ నుంచి ఇతర రాష్ట్రాలకు రైతులు వ్యాపారులు ఎగుమతి చేస్తుంటారు. ఇక్కడ పండించే మామిడి రుచి రంగు వాసన ఉంటుంది .అందువల్ల భారతదేశంలోనే వీరబల్లె బెనిషా కు మంచి డిమాండ్ ఉంది. అలాగే రైల్వే కోడూరు, దామల్చెరువు ప్రాంతాల నుంచి ఢిల్లీ ముంబై తమిళనాడు కేరళ ఆగ్రా తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు ఇక్కడికి వచ్చి ఈ మూడు నెలల పాటు 200 కోట్లకు పైగా వ్యాపారం చేస్తుంటాను. గుత్తి ,గుంతకల్లు, ఆళ్లగడ్డ, నంద్యాల, కడప, అనంతపురం తదితరు ప్రాంతాల నుంచి కూలీలు సీజన్లో ఉండి ఇక్కడ పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతుంటారు. సుమారుగా ఇతర జిల్లాల నుంచి 2000 మంది వరకు కూలీలు దామల్చెరువు, రైల్వే కోడూరు ప్రాంతాల మార్కెట్లకు వస్తుంటారు. నాణ్యమైన కాయలు మరింత ధర పలుకుతున్నాయి. మచ్చ లేకుండా బాగా నాణ్యతగా ఉంటే వాటిని గ్రేడింగ్ చేసి మరింత అధిక ధరకు విక్రయిస్తుంటాడు. దీంతో రైతులు నేరుగా ఇతర ప్రాంతాల వ్యాపారులకు ఇలాంటి నాణ్యత గాయాలు అమ్ముకుంటూ అధిక మొత్తంలో సొమ్ము చేసుకుంటూ ఉంటారు. గత ఏడాది ఆశించిన స్థాయిలో దిగుబడి లేకపోవడంతో వర్షాలు లేక దిగుబడును లేక మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. నవంబర్, డిసెంబర్ నెలలో కురిసిన జల్లులకు ఆలస్యంగా నైనా మామిడి చెట్లు 50% మేరకు పూతలు వచ్చాయి. దిగుబడులు కూడా ఆశాజనకంగానే వస్తున్నాయని రైతులు గంపెరాశతో ఉన్నారు. ఇప్పటికే సాగు ఒక ఎకరా సాగు కోసం 70 వేల వరకు ఖర్చు చేశామని, రెండు దఫాలుగా మందులు పిచికారీ చేశామని పలువురు రైతులు తెలిపారు .కాయలు వచ్చే సమయానికి డిమాండ్ ఉంటే పెట్టిన ఆదాయం చేతికి అందుతుందని అంతో ఇంతో చేయికి ఆదాయం వస్తుందని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈదురు గాలులు, ప్రకృతి వైపరీత్యాలు తోబాటు మార్కెట్ల గిట్టుబాటు ధరలు ఉంటే ఈ పూతతోనైనా ఖర్చులు పోను ఎకరాకు 20000 రూపాయలు అయినా చేతికి అందుతుందని రైతులు తెలుపుతున్నారు.

## చెత్త సేకరణ బుట్టలను పంపిణి చేసిన అధికారులు,ప్రజా ప్రతినిధులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండలం పరిధిలోని స్థానికంగా ఉన్న ఎంపీడీఓ కార్యాలయంలో ఈఓఆర్డి శ్రీహరి నేతృత్వంలో మండల ఎంపీపీ ఎర్ర నాగప్ప, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె. నాగేంద్ర, ఉమ్మడి కర్నూల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు సమక్షంలో మండలంలోని గ్రామ పంచాయతీలకు సంబంధించిన తడి చెత్త,పొడి చెత్త సేకరణ ప్లాస్టిక్ బుట్టలను మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సర్పంచులకు బుధవారం రోజున చెత్త బుట్టలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ రాంపల్లి ఆర్ తిరుపాల్ నాయుడు,మండలంలోని వివిధ గ్రామాల,గ్రామ పంచాయతీ సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులు జొన్నగిరి సర్పంచ్ ఓబులేసు,తుగ్గలి ఎంపీటీసీ రాజు,కడమకుంట్ల గ్రామ సర్పంచ్ సలహాదారులు సుల్తాన్,బొందిమడుగుల గ్రామ సర్పంచ్ సలహాదారులు ఎస్. ప్రతాప్ యాదవ్,మారెళ్ల గ్రామ సర్పంచ్ సలహాదారులు ఎర్రం సుధాకర్ రెడ్డి, ఎద్దులదొడ్డి గ్రామ సర్పంచ్ రాముల విజయ్,పెండేకల్ గ్రామ ప్రెసిడెంట్ సలహాదారులు మద్దిలేటి,రాము నాయక్,ముక్కెళ్ళ సర్పంచ్ సలహాదారులు రామచంద్ర,వివిధ గ్రామాలనుండి వచ్చిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాజు నాయక్,ముంతాజ్ భేగం,కార్తిక్, మనోహర్,రాంకొండ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు,మారెళ్ల నల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డు ఎస్సీ కాలనీలో తాగునీటి అవసరాలకు నూతన బోరు ఏర్పాటు,

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో అభివృద్ధి అంటే ఎమ్మిగనూరులో గుర్తు వచ్చేది బీవీ కుటుంబం అని, ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి గారి చొరవతో 9వ వార్డులో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి 9వ వార్డు టీడీపి ఇంచార్జి కటారి రాజేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగామాట్లాడుతూ తమ వార్డులో నీటి సమస్యను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లగా తాగునీటి అవసరాల కోసం వెంటనే బోరు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్ కనెక్షన్ ద్వారా పనులు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే తమ వార్డులో పెద్ద కామేలా నుంచి ఆర్సీఎం చర్చి వరకు రూ. 40 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి మంజూరు అయిందని తెలిపారు. వార్డుల్లో అభివృద్ధి జరగాలంటే ఒక బీవీ కుటుంబానికే సాధ్యం అవుతుంది. గత ఐదేళ్ల నుండి జరగని అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వం వచ్చాక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. కొందరైతే ఎక్కడెక్కడ రోడ్డు నిర్మాణం పనులు మంజూరు అయ్యాయో తెలుసుకొని, అక్కడకు వెళ్లి ధర్నా చేసి తాము ధర్నా చేసినందుకు రోడ్డు వేశారని గొప్పలు చెప్పుకోవడం మంచి పద్ధతి కాదు. గత ఐదేళ్ల ఎమ్మిగనూరు పట్టణంలో జరగని అభివృద్ధి గురించి మాట్లాడలేదుగానీ, కూటమి ప్రభుత్వంలో 5 ఏళ్ల తర్వాత జరుగుతున్న అభివృద్ధి గురించి విమర్శలు చేయడం సరికాదు. అభివృద్ధి అంటే బీవీ..బీవీ అంటే అభివృద్ధికి ఒక బ్రాండ్ గా నిలుస్తున్నారు. ప్రతి వార్డును సుందరంగా తయారు చేయడమే బీవీ కుటుంబం లక్ష్యం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,వార్డు కార్యకర్తలు ఇబ్రహీం,రఘు. అనిల్ కుమార్, బడే సాబ్, కళ్యాణ్,జాన్.మూర్తి.వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

# బందెల కాయల దాడుల్లో తీవ్రంగా గాయపడిన రైతు కూలీలు...

**ఉదయం న్యూస్ చింతకుంట**



దళితులము కాబట్టే మాపై దాడులకు తెగబడ్డారంటూ వాపోతున్న రైతు కూలీలు.. రైతు కూలీలపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించిన దళిత సంఘాల నాయకులు..

రైతు కూలీలపై దాడులకు తెగబడిన వారిని కఠినంగా శిక్షించాలని మీడియా ముఖంగా డిమాండ్ చేసిన ఎం ఎస్ పి, ఎం ఆర్ పి ఎస్ నాయకులు బాల ఓబులేసు, కేపీ ఓబులేసు.పోలీసులు.. దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోతే జిల్లా రాష్ట్రస్థాయిలో దళిత సంఘాలు ప్రజా సంఘాలు ఏకమై తీవ్రమైన ఉద్యమం చేస్తామంటూ హెచ్చరికలు చేసిన దళిత సంఘాల నాయకులు.

## నందవరం మండలంలో ఉన్న రెయిన్బో పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్**



ఎమ్మిగనూరు నందవరం మండలంలో ఇష్టానుసారంగా విద్యార్థులు ను ఆటోల్లో, వ్యాన్లో తరలిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై ముక్యంగా రెయిన్బో పాఠశాల పై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఆర్పీ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది, ఆర్యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్లు జాయింట్ కలెక్టర్ నవ్య గారికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం మండలంలో ప్రైవేట్ పాఠశాలలో సరైన అనుమతులు లేని వాహనాలు లో మరియు బయట వాహనాల లో విచ్చలవిడిగా విద్యార్థులను తరలిస్తునారు అని, ఈ విషయం పై చాలా సార్లు ఏం ఆర్ ఓ,ఏం ఈ ఓ లకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం కే మద్దత్తు తెలుపుతున్నారు. ఇప్పటికి ఈరోజు వరకు కూడా విద్యార్థులను ఆటోల్లో, వ్యాన్లో తీసుకువెళ్తున్నారు అని విద్యార్థులకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే దానికి మండలం అధికారులు కారణం అవుతారు అని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. అనంతరం జే సి నవ్య గారు సానుకూలంగా స్పందించి ప్రైవేట్ పాఠశాలపై మరియు ఏం ఈ ఓ పై కఠిన చర్యలు తీసుకుంటాం అని విద్యార్థి సంఘాలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు రమేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు

## పి.డి.ఎస్.యు విలీన సభను జయప్రదం చేయాలి....

పి.డి.ఎస్.యు పట్టణ కార్యదర్శి నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ...

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**




ఎమ్మిగనూరు పట్టణంలో 1974 అక్టోబర్ 12న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఏర్పడిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు తన 50 ఏళ్ల అర్ధ శతాబ్ద ఉత్సవాలను ఘనంగా జరుపుకుంది. 2013లో రెండుగా చీలిన పి.డి.ఎస్.యు, ప్రస్తుతం రెండు కార్యవర్గాలు నెల్లూరు నగరంలో ఈనెల 14న విలీన సభ నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని కోరుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పోస్టర్లు ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ ఆలూరు పట్టణ కార్యదర్శి నరసింహ రెడ్డి మాట్లాడుతూ..పి.డి.ఎస్.యు సంఘం చరిత్రలో చారిత్రాత్మకమైన సందర్భం అన్నారు. ఈ ఐక్యత దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పాటున అందిస్తుందన్నారు. దీని ద్వారా దేశంలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. దేశంలో నిరుద్యోగం, అవినీతి పెరిగిపోయిందన్నారు. యూజీసి నియమ నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకొని విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద శక్తులుగా నిలయాలుగా మార్చేందుకు కుట్ర చేస్తుందన్నారు. కావున నెల్లూరు నగరంలో 14న జరిగే పిడియస్ యు సంస్థల విలీన సభకు విద్యావంతులు మేధావులు విద్యార్థులు యువత ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిరణ్, రాకేష్, అబ్దుల్, కార్తీక్,చరణ్, హనుమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూపీఐ లిమిట్ రూ.5 లక్షలకు పెంపు..

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా సెక్యూరిటీల మార్కెట్లో చెల్లింపులు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తెలిపింది. సురక్షితంగా, సమర్థవంతంగా చెల్లింపులు చేసేందుకు, మోసగాళ్ల నుంచి చట్టబద్ధమైన ఆర్థిక ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. యూపీఐ చెల్లింపుల పరిమితిని రూ. 5 లక్షలకు పెంచనున్నట్లు తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

ప్రస్తుతం దేశీయ డిజిటల్ చెల్లింపుల్లో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)దే అగ్రస్థానం. నిత్యం కోట్లల్లో ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టేందుకు సైతం యూపీఐ అనుమతించారు. అయితే, యూపీఐ




ద్వారా మోసాలు పెరుగుతున్న క్రమంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. సెక్యూరిటీల మార్కెట్‌లో చెల్లింపులు సురక్షితంగా, సమర్థవంతంగా ఉండేందుకు, మోసగాళ్ల నుంచి ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని తెలిపింది. తమ వద్ద నమోదు చేసుకున్న ఆర్థిక ఇంటర్మీడియరీల కోసం ప్రత్యేక యూపీఐ అడ్రస్ రూపొందించాలనుకుంటున్నట్లు తెలిపింది. ఇలా చేయడం ద్వారా ఇన్వెస్టర్లు నమోదిత కంపెనీలకు మాత్రమే చెల్లిస్తున్నామని సులభంగా నిర్ధారించుకునేందుకు అవకాశం లభిస్తుందని సెబీ తెలిపింది. క్యాపిటల్ మార్కెట్ ట్రాన్సాక్షన్ల కోసం యూపీఐ పేమెంట్ల పరిమితిని రోజుకు రూ. 5 లక్షలకు పెంచాలనుకుంటున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఈ పరిమితి రోజుకు రూ. 2 లక్షలుగా ఉంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తో చర్చలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఈ ప్రతిపాదనలపై సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. ఫిబ్రవరి 21వ తేదీలోగా ప్రజల నుంచి అభిప్రాయాలు కోరింది.

మార్కెట్లో చెల్లింపులకు యూపీఐ విధానాన్ని 2019 లో తొలిసారి అందుబాటులోకి తీసుకొచ్చింది సెబీ. అయితే, యూపీఐ చెల్లింపుల ద్వారా మోసాలు ఎక్కువయ్యాయి. పలు నమోదు కాని కంపెనీలు ఇన్వెస్టర్లను తప్పుదారి పట్టించి, మోసపూరితంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. ఈ సమస్య రోజు రోజుకు పెరుగుతుండడంతో పరిష్కరించేందుకు ప్రతి నమోదిత ఇంటర్మీడియరీ కోసం ప్రత్యేక ఆల్ఫాన్యూమరిక్ యూపీఐ ఐడీ రూపొందించాలని సెబీ ప్రతిపాదించింది. సరైన ఇంటర్మీడియరీకే యూపీఐ పేమెంట్లు చేరినట్లు నిర్ధారించుకునేందుకు వీలుపడుతుందని తెలిపింది. నిర్ధారణ కోసం పచ్చ రంగు త్రికోణాకారంలో, థమ్స్ అప్ చిహ్నాన్ని పంపుతారు. ఇలా త్రికోణాకారం, థమ్స్ అప్ గుర్తులు రాలేదంటే అనధికార సంస్థకు చెల్లింపులు చేసినట్లు నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.

# నెలకు ఈఎంఐ ఎంత కట్టాలి..?

దాదాపుగా దేశంలోని అన్ని ప్రముఖ బ్యాంకులు లోన్లు ఆఫర్ చేస్తుంటాయి. ఇప్పుడు చిన్న చిన్న అవసరాలకు కూడా బ్యాంకుల్లో లోన్ల కోసం చూస్తున్నారన్న సంగతి తెలిసిందే. అయితే పర్సనల్ లోన్లు, కార్ లోన్లు, ఎడ్యుకేషనల్ లోన్లు, హోం లోన్లు ఇలా చాలానే ఉంటాయి. ఇప్పుడు దేశంలోని ప్రముఖ బ్యాంకుల్లో లోన్ వడ్డీ రేట్లు, ఈఎంఐల గురించి తెలుసుకుందాం.

ఇటీవలి కాలంలో మన దేశంలో కార్లు కొనుగోలు చేసే వారి సంఖ్య పెరిగిపోయిందని చెప్పొచ్చు. ఎలా అయినా కారు కొనాలనేది కొందరికి అవసరం అయితే.. ఇంకొందరికి లక్ష్యంగా ఉంటుంది. ఇప్పుడు మార్కెట్లో ఏ ఆదాయ వర్గానికి సరిపడా అలా అని వివిధ రకాల మోడళ్ల కార్లు అందుబాటులో ఉన్నాయి. దాదాపుగా అన్ని బ్యాంకులు ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు విరివిగా కార్ లోన్లు ఇవ్వడం వల్ల కూడా కార్లు కొనే వారి సంఖ్య పెరిగిపోయింది. ఎక్కడైనా లోన్ విషయానికి వస్తే క్రెడిట్ స్కోరు కీలక పాత్ర పోషిస్తుందని చెప్పొచ్చు. సాధారణంగానే క్రెడిట్ స్కోరు 700



కంటే ఎక్కువగా ఉంటే లోన్ పొందే సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని చెప్పొచ్చు.

అయితే క్రెడిట్ స్కోరు 750, అంతకంటే ఎక్కువ ఉన్న వారికి లోన్ వడ్డీ రేట్లు కాస్త తక్కువే ఉంటాయి. ఇక లోన్ కాలవ్యవధి 7 సంవత్సరాల వరకు ఉంటుంది. చాలా బ్యాంకులు సాధారణంగా కారు ఆన్- రోడ్ ధరలో 80 నుంచి 90 శాతం వరకు లోన్ ఇస్తుంటాయి. కొన్ని బ్యాంకులైతే కారు విలువపైన 100 శాతం వరకు కూడా ఫైనాన్సింగ్ ఇస్తుంటాయి. అయితే లోన్ వడ్డీ రేట్లు బ్యాంకుల్ని బట్టి మారుతుంటాయి. ఒక్కో దాంట్లో ఒక్కో విధంగా ఉంటాయని చెప్పొచ్చు.

అందుకే బ్యాంకుల్లో లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లతో పాటుగా ప్రాసెసింగ్ ఫీజులు, రీపేమెంట్ ఛార్జీలు, ఇతర ఛార్జీల గురించి తెలుసుకోవాలి. ఇప్పుడు కార్ లోన్లపై వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఏ విధంగా ఉన్నాయి. ఇంకా ప్రతి రూ. లక్ష లోన్‌పై 7 సంవత్సరాల వ్యవధికి ఈఎంఐ ఎలా ఉందో తెలుసుకుందాం.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 9.10 శాతం నుంచి వడ్డీ రేట్లు ప్రారంభం అవుతున్నాయి. ఇక్కడ ప్రతి రూ. లక్ష లోన్‌పై రూ. 1614 ఈఎంఐ పడుతుంది. ఐసీఐసీఐ బ్యాంకులో కూడా 9.10 శాతం నుంచే ప్రారంభం అవుతున్నాయి. ఇక్కడ కూడా ఈఎంఐ రూ. 1614 గా ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో వడ్డీ రేట్లు 9.40 శాతం నుంచి మొదలవుతున్నాయి. ఇక్కడ ఈఎంఐ రూ. 1629గా ఉంది. యాక్సిస్ బ్యాంకులో 9.30 శాతం నుంచి వడ్డీ రేట్లు షురూ అవుతున్నాయి. ఇక్కడ కూడా 9.30 శాతం వడ్డీ రేట్లు ఉండగా.. ఈఎంఐ రూ. 1624గా ఉంది.

కోటక్ మహీంద్రా బ్యాంకులో 7.70 శాతం నుంచి వడ్డీ రేట్లు మొదలవుతున్నాయి. ఇక్కడ ఈఎంఐ రూ. 1544 గా ఉంది. కెనరా బ్యాంకు

**క్రెడిట్ స్కోరు 750, అంతకంటే ఎక్కువ ఉన్న వారికి లోన్ వడ్డీ రేట్లు కాస్త తక్కువే ఉంటాయి. ఇక లోన్ కాలవ్యవధి 7 సంవత్సరాల వరకు ఉంటుంది.**

8.70 శాతం నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఇక్కడ ఈఎంఐ రూ. 1594 గా ఉంది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యూనియన్ బ్యాంకులో వడ్డీ రేట్లు రేట్లు 8.70 శాతంగానే ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకులో 8.75 శాతం నుంచి వడ్డీ రేట్లు ప్రారంభమవుతున్నాయి. ఈఎంఐ రూ. 1596 గా ఉంది.

# రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్..

వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు భారీ ఉపశమనం కల్పిస్తూ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించింది కేంద్రం. ఈ మేరకు బడ్జెట్లో ప్రకటన చేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. కొత్త పన్ను విధానాన్ని మరింత ఉన్నతీకరించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఛైర్మన్ రవి అగర్వాల్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. 90 శాతానికిపైగా పన్ను చెల్లింపుదారులు కొత్త పన్ను విధానంలోకి మారిపోతారని అంచనా వేశారు. ఇప్పటికే పాత పన్ను విధానం నుంచి కొత్త విధానంలోకి 75 శాతం మంది ట్యాక్స్ పేయర్లు మారిపోయారని తెలిపారు.

'కొత్త పన్ను విధానంలో ఎలాంటి తగ్గింపులు, మినహాయింపులు ఉండవు. దీంతో ట్యాక్స్ నిపుణుల అవసరం లేకుండానే ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసుకోవచ్చు. సాధారణ పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం వెల్లడించేందుకు ఎక్కువగా కష్టపడాల్సిన పని లేదు. ఐటీఆర్- 1 ఫామ్ ద్వారా ముందుగానే వారి ఆదాయ వివరాలు, టీడీఎస్ వంటివి నమోదై ఉంటాయి.' అని సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్ తెలిపారు.

గత సంవత్సరం 90 వేల మంది ట్యాక్స్ పేయర్లు తప్పుడు లేదా బోగస్ మినహాయింపులు క్లెయిమ్ చేస్తూ రిటర్నులు దాఖలు చేశారని రవి అగర్వాల్ తెలిపారు. ఆ తర్వాత సవరించిన రిటర్నులు సమర్పిం చి రూ.1000 కోట్ల వరకు పన్ను చెల్లించా రని పేర్కొన్నారు. 90 లక్షల మంది ఐటీఆర్-యూ (అప్‌డేటెడ్ ఐటీఆర్)లు సమర్పించడంతో ప్రభుత్వానికి రూ.8500 కోట్లు పన్నులు వచ్చాయన్నారు.

ఆర్టిఫిషియ ల్ ఇంటెలిజెన్స్ ద్వారా హ్యూమన్ ఇంటెలి జెన్స్ వినియోగించడం ద్వారా వివిధ రకాల డేటాను ఎలక్ట్రానిక్ పద్ధతిలో విశ్లేషించడం ద్వారా ఐటీ శాఖ పన్ను చెల్లింపుదారుల పూర్తి సమచారాన్ని సేకరిస్తున్నట్లు చెప్పారు.

బోగస్ తగ్గింపు క్లెయిమ్‌లతో ఐటీ రిటర్నులు దాఖలు చేసేందుకు ప్రయత్నిస్తే దొరికిపోతారని హెచ్చరించారు సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్. సరైన వివరాలు నమోదు చేయాలన్నారు. ఇప్పటికే చాలా మంది సరైన వివరాలు నమోదు చేస్తున్నారని, దీంతో ఎక్కువ మంది ఐటీ రిటర్నులను స్క్రూటినీ చేయాల్సిన అవసరం రావడం లేదని తెలిపారు. ఏఐ సహా అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్నట్లు నొక్కి చెప్పారు. ట్యాక్స్ పేయర్లు జాగ్రత్తగా అన్ని ఆదాయాల వివరాలు వెల్లడించాలన్నారు.

# ఒక్క కారణంతో సెన్సెక్స్ 700 డౌన్..!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఇవాళ సెన్సెక్స్ ఏకంగా 700 పాయింట్ల వరకు కోల్పోయింది. దలాల్ స్ట్రీట్‌పై ప్రభావం చూపిన అంశాలను ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఈ వారాన్ని దేశీయ స్టాక్ మార్కెట్లో నష్టాలతో ప్రారంభించాయి. కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తొలిరోజు ట్రేడింగ్ అనుకూలంగా ఉంటుందని అంతా భావించినా ట్రంప్ రూపంలో పిడుగుపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ పాలసీ ప్రకటించిన క్రమంలో అది వివిధ దేశాల మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అనిశ్చితి నెలకొంది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో దేశీయ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు భారీగా పడిపోయాయి. ఒక దశలో సెన్సెక్స్ 700 పాయింట్లకుపైగా నష్టపోయింది.

బడ్జెట్ రోజు శనివారం ట్రేడింగ్ సెషన్‌లో 77,506 వద్ద ముగిసిన సెన్సెక్స్ సోమవారం నాటి ట్రేడింగ్‌లో 77,064 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. ఆ తర్వాత 76,756 కనిష్ఠ స్థాయని తాకింది. ఆ తర్వాత మధ్యాహ్నం 1.30 గంటల సమయం కాస్త కోలుకుని సెన్సెక్స్ 350 పాయింట్ల నష్టంతో 77 వేల 156 వద్ద ట్రేడింగ్ అవుతోంది. అలాగే నిఫ్టీ 50 ఇండెక్స్ 143 పాయింట్లు కోల్పోయి 23,338 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ బ్యాంక్స్ ఇండెక్స్ 0.59 శాతం నష్టపోగా నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1.27 శాతం నష్టపోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలు పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో వాణిజ్య యుద్ధం తప్పదన్న సంకేతాలు వస్తున్నాయి. అది అంతర్జాతీయ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించింది. ఆసియా మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. జపాన్ నిక్కీ, కొరియా కోస్పీ 3 శాతానికిపైగా నష్టపోయాయి. మరోవైపు.. భారత రూపాయి మారకం విలువ తొలిసారి రూ.87 మార్క్ దాటింది. ట్రంప్ టారిఫ్ పాలసీతో డాలర్ బలపడడంతో రూపాయి విలువ పడిపోయింది. వీటితో పాటుగా విదేశీ పెట్టుబడిదారులు తమ నిధులను దేశీయ మార్కెట్ల నుంచి మళ్లిస్తుండడమూ ఒక కారణంగా తెలుస్తోంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీలో బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, విప్రో, ఐచర్ మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు సగటున 2.50 శాతం లాభంతో కొనసాగుతున్నాయి. అయితే, లార్సెన్, ఓఎన్‌జీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, బీపీసీఎల్, కోల్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటార్స్, వంటి ప్రధాన కంపెనీల షేర్లు 3 శాతానికిపైగా నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

# దేశం గొప్పగా మారాలంటే.. భారం మోయాల్సిందే..

ముందునుంచీ చెప్పినట్లుగానే పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలతోపాటు చైనాపైనా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల కొరడా ఝుళిపించారు. దీర్ఘకాలిక మిత్ర దేశాలైన కెనడా, మెక్సికోలపై ఆయన భారీగా పన్నులు విధించారు. ఆ రెండు దేశాల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం.. చైనా నుంచి దిగుమతి అయ్యే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసి.. మరో వాణిజ్య యుద్ధానికి తెరతీశారు.




మరోసారి వాణిజ్య యుద్ధానికి డొనాల్డ్ ట్రంప్ తెరలేపడంతో అటు ప్రపంచ దేశాలతో పాటు అమెరికన్లు ఆందోళనకు గురవుతున్నారు. మిత్రదేశాలైన కెనడా, మెక్సికోతో పాటు చైనాలపై భారీగా దిగుమతి సుంకాలను విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ట్రంప్ నిర్ణయం ప్రతీకార చర్యలకు కారణమవడంతోపాటు ధరలు కూడా పెరిగే ప్రమాదముందనే ఆందోళన నెలకుంది. ఈ నేపథ్యంలో స్పందించిన అమెరికా అధ్యక్షుడు.. దేశం గొప్పగా మారాలంటే.. దిగుమతి సుంకాల పెంపుదల భారం మోయాల్సిందేనని అమెరికన్లకు తేల్చిచెప్పారు. వాణిజ్య భాగస్వామ్య దేశాలపై సుంకాల పెంపుతో పౌరులు ఆర్థిక భారం మోయాల్సి రావచ్చన్నారు. అయితే, ఈ విషయంలో తప్పక ప్రతిఫలం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత దిగుమతి సుంకాల పెంపు తప్పదని ట్రంప్ స్పష్టం చేశారు. వాణిజ్య లోటు ఉన్న దేశాలపై సుంకాలు విధిస్తానని చెబుతూ వస్తున్నారు. ఈ క్రమంలో కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం, చైనాపై 10 శాతం పన్నులను విధిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. అమెరికన్లను రక్షించాల్సిన అవసరం ఉందన్న ట్రంప్.. అధ్యక్షుడిగా పౌరులందరికీ భద్రత కల్పించడం తన బాధ్యత అని తెలిపారు. అక్రమ వలసదారులను, డ్రగ్స్‌ను దేశ సరిహద్దుల్లోకి రాకుండా తరిమికొడతానని ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చానని, దానికి తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు.

అటు, ట్రంప్ నిర్ణయంపై కెనడా, మెక్సీలు తీవ్రంగా స్పందించారు. ఆ దేశాలు ప్రతీకార చర్యలకు ఉపక్రమించాయి. ఇందులో భాగంగా 155 బిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన అగ్రరాజ్యం దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రకటించారు. మెక్సికో సైతం అదే దారిలో వెళ్తోంది. తాము కూడా అమెరికా దిగుమతులపై సుంకాలు విధిస్తామని ఆ దేశ అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ప్రకటించారు. దీంతో అమెరికన్లపై మరింత భారం పడొచ్చని ట్రంప్ పేర్కొన్నారు.

మరోవైపు, అమెరికాపై వరల్డ్ ట్రేడ్ సెంటర్ (డబ్ల్యూటీవో)లో ఫిర్యాదు చేస్తామని చైనా ప్రకటించింది. అయితే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యతో అక్రమ వలసలు, ఫెంటానిల్ రవాణా కట్టడి అవకాశాలు ఏమేరకు ఉంటాయనే విషయం

అటుంచితే.. ద్రవ్యోల్బణం పెరిగే ముప్పు మాత్రం అధికంగా ఉందని సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇవి అమెరికా పౌరులను మరింత ఇబ్బందులకు గురిచేస్తాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే అన్నింటికి సిద్ధంగా ఉండాలని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు.

# కుంభమేళా తొక్కిసలాట పిల్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు..



ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనలో 30 మంది మృతి చెందగా.. మరో 60 మంది భక్తులు తీవ్ర గాయాలపాలైన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఘటనకు సంబంధించిన యూపీ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఓ న్యాయవాది వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. కుంభమేళా తొక్కిసలాట ఘటన దురదృష్టకరం అని, ఆందోళన కల్గించే అంశమని చెబుతూ నే.. పిటిషనర్‌ను అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఫిబ్రవరి 29వ తేదీ మౌని అమావాస్య రోజు వేకువజామున తొక్కిసలాట జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఘటనలో మొత్తం 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోగా.. మరో 60 మంది తీవ్రంగా గాయపడినట్లు యూపీ సర్కారు వెల్లడించింది. అయితే ఈ ఘటనకు కారణం యూపీ ప్రభుత్వ అధికారులే అంటూ ఓ న్యాయవాది సుప్రీం కోర్టులో పిల్ వేశారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. ఆ పిల్‌ను తిరస్కరించింది. ఈ ఘటనపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలంటూ పిటిషనర్‌కు సూచించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఫిబ్రవరి 29వ తేదీన మౌని అమావాస్య సందర్భంగా.. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు తరలి వచ్చారు. వేకువజాము నుంచే త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు కుప్పలు తెప్పలుగా వెళ్లారు. అయితే చీకటిగా ఉండడం, చెత్త డబ్బాలు అడ్డుగా ఉండడంతో అవి కనిపించక కొంత మంది భక్తులు కింద పడిపోయారు. అది గమనించికుండా వెళ్లి మరికొంత మంది భక్తులు వారిపై పడగా.. తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో మొత్తం 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోగా.. మరో 60 మందికి పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఈ ఘటనకు కారణం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వమేనని.. సర్కారు అధికారులే దీనిపై బాధ్యత వహించాలంటూ విశాల్ తివారీ అనే న్యాయవాది సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్రాలకు స్పష్టమైన, విధాన పరమైన మార్గదర్శకాలు ఇవ్వాలంటూ కోరారు. అలాగే భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా ఉండేందుకు వీఐపీ ట్రీట్‌మెంట్‌ను రద్దు చేయాలని సూచించారు.

తాజాగా దీనిపై స్పందించిన సుప్రీం కోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. ఈక్రమంలోనే ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈఘటనపై ఇప్పటికే జ్యూడీషియల్ దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. ఇలాంటి ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యమే హైకోర్టులో కూడా దాఖలు అయిందని వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు కుంభమేళా తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని.. ఆందోళన కల్గించే అంశమని చెప్పుకొచ్చింది. ఈక్రమంలోనే ఈ పిల్‌ను తిరస్కరించి.. పిటిషనర్‌ను అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది.

# సీఈసీకి బీజేపీ ఆఫరిచ్చింది..

**ఈ నెలాఖరుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పదవీ విరమణ పొందబోతున్నారని.. ఆయనకు బీజేపీ ఏదో ఆఫర్ ఇచ్చే ఉంటుందంటూ వివరించారు. రాష్ట్రపతి పదవినో, గవర్నర్ పదవినో కట్టబెడతానని చెప్పడం వల్లే ఆయన పదవులపై ఆశతో దేశ ప్రజస్వామ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తున్నారంటూ ఆరోపించారు. ఇప్పటికైనా సీఈసీ రాజీవ్ కుమార్ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కకు పెట్టి.. ఎన్నికలను న్యాయబద్ధంగా నిర్వహించాలని కోరుతున్నానంటూ కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు.**

నిర్వహించబోతున్నారు. అయితే ప్రచార కార్యక్రమాలు నేటితోనే ముగిసిపోతుండగా.. ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ బీజేపీతో పాటు సీఈసీపై ఘాటు విమర్శలు చేశారు. భారతీయ జనతా పార్టీ ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఏదో పదవి ఇస్తానని హామీ ఇచ్చిందని.. అందుకే ఆయన బీజేపీ చేసే గుండాయిజంపై నోరు మెదపకుండా, చర్యలు తీసుకోకుండా ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారంటూ ఆరోపించారు. మరో రెండు రోజుల్లోనే దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈక్రమంలోనే ప్రధాన పార్టీలన్నీ పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ఓటర్లను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు



చేస్తున్నాయి. నేడే ప్రచార కార్యక్రమాలు ముగిసిపోతుండడంతో.. ఢిల్లీ వ్యాప్తంగా అన్ని పార్టీల వాళ్లు సభలు, ర్యాలీలు నిర్వహించుకుంటూ ఇతర పార్టీలపై దుమ్మెత్తి పోస్తున్నారు. అయితే తాజాగా ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ షాకింగ్ కామెంట్లు చేశారు. బీజేపీ ఆఫర్లకు లొంగిన ప్రధాన ఎన్నికల కమిషనర్.. దేశ ప్రజాస్వామ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.

ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. అయితే నేటితో ప్రచార కార్యక్రమాలు ముగిసిపోతుండగా.. చివరి రోజు అన్ని పార్టీల నేతలు ప్రచారాలతో ఢిల్లీని హోరెత్తిస్తున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ సైతం.. ప్రధాన ప్రతిపక్షమైన బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. కేవలం బీజేపీపైనే కాకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌పై కూడా ఘాటు విమర్శలు చేశారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ముందు ఈసీ లొంగిపోవడం చూస్తుంటే స్వతంత్ర సంస్థ ఉనికి పూర్తిగా కోల్పోయినట్లు తెలుస్తుందంటూ కేజ్రీవాల్ అన్నారు. ఈ నెలాఖరుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పదవీ విరమణ పొందబోతున్నారని.. ఆయనకు బీజేపీ ఏదో ఆఫర్ ఇచ్చే

**కేవలం బీజేపీపైనే కాకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌పై కూడా ఘాటు విమర్శలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ముందు ఈసీ లొంగిపోవడం చూస్తుంటే స్వతంత్ర సంస్థ ఉనికి పూర్తిగా కోల్పోయినట్లు తెలుస్తుందంటూ కేజ్రీవాల్ అన్నారు. ఈ నెలాఖరుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పదవీ విరమణ పొందబోతున్నారని.. ఆయనకు బీజేపీ ఏదో ఆఫర్ ఇచ్చే ఉంటుందంటూ వివరించారు.**

ఉంటుందంటూ వివరించారు. రాష్ట్రపతి పదవినో, గవర్నర్ పదవినో కట్టబెడతానని చెప్పడం వల్లే ఆయన పదవులపై ఆశతో దేశ ప్రజస్వామ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తున్నారంటూ ఆరోపించారు.

ఇప్పటికైనా సీఈసీ రాజీవ్ కుమార్ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కకు పెట్టి.. ఎన్నికలను న్యాయబద్ధంగా నిర్వహించాలని కోరుతున్నానంటూ కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు. మరో రెండు రోజుల్లోనే ఎన్నికలు ఉండనుండగా.. బీజేపీ గూండాలు ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని అనేక దాడులు చేస్తోందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంత జరుగుతున్నా ఢిల్లీ పోలీసులు సైతం చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఓవైపు ఢిల్లీ ప్రజల అభివృద్ధి కోసం తాము అనేక పథకాలు తీసుకు వస్తుంటే.. బీజేపీ మాత్రం గొడవలు సృష్టించేందుకు గూండాలను పంపుతోందని ఆరోపించారు. అలాగే ఓటింగ్ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు తమ నేతలకు స్పై కెమెరాలు ఇస్తున్నామని కూడా కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రజలు ఈ విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని.. ఎవరి వల్ల ఢిల్లీకి మంచి జరుగుతుందో బేరీజు వేసుకుని మరీ ఓట్లు వేయాలని వివరించారు.

# హద్దులుండవు..



ఎన్టీఆర్ 'దేవర'లో 'చుట్టమల్లే' పాట ఎంత వైరలైందో తెలిసిందే. ఆ సాంగ్ విడుదలైన నాటినుంచి ఇప్పటివరకూ సోషల్ మీడియాలో ట్రెండ్ సృష్టిస్తూనే ఉంది. తాజాగా ఈ పాటను బ్రిటిష్ పాప్ సింగర్ ఎడ్వర్డ్ క్రిస్టోఫర్ షీరన్ పాడారు. దీనికి సంబంధించిన వీడియో క్షణాల్లో వైరల్‌గా మారింది. దీనిపై ఎన్టీఆర్ స్పందించారు.

తాజాగా బెంగుళూర్‌లో ఎడ్వర్డ్ క్రిస్టోఫర్ షీరన్ తొలి ప్రదర్శన ఇచ్చారు. ఆ ఈవెంట్‌లో దేవర సినిమాలోని చుట్టమల్లే సాంగ్ పాడి ఆడియన్స్‌లో జోష్ నింపారు. బ్రిటిష్ సింగర్ నోట తెలుగు పాట రావడంతో ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై ఎన్టీఆర్ స్పందిస్తూ.. "సంగీతానికి హద్దులు ఉండవు. మీరు ఈ విషయాన్ని మరోసారి నిరూపించారు. మీ గొంతులో చుట్టమల్లే పాట వినడం నిజంగా ప్రత్యేకం" అంటూ ఆ పాప్ సింగర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఆరేళ్ల తర్వాత యంగ్ టైగర్ సోలో రిలీజ్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన 'దేవర' సూపర్ హిట్‌గా నిలిచింది. కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా మంచి వసూళ్లు సాధించింది. ఇందులోని పాటలన్నీ భారీ వ్యూస్‌ను సొంతం చేసుకున్నాయి. ప్రత్యేకించి 'చుట్టమల్లే' సాంగ్ సోషల్ మీడియాను షేక్ చేసింది. కొన్ని వందల రీల్స్ ఈ పాటపై షేర్ అయ్యాయి. ఎన్టీఆర్ సరసన జాన్వీ నటించిన ఈ సినిమా సీక్వెల్ వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు. మొదటిభాగం కంటే రెండోభాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని దర్శకుడు ఇటీవల చెప్పారు. పార్ట్–1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు.



## సెట్లో నయన సందడి

ఓ వైపు కథానాయికగా అగ్రతారల సరసన నటిస్తూనే.. మరోవైపు మహిళా ప్రాధాన్య చిత్రాల్లో శక్తిమంతమైన పాత్రల్ని పోషిస్తూ ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది నాయిక నయనతార. ఓ వైపు కథానాయికగా అగ్రతారల సరసన నటిస్తూనే.. మరోవైపు మహిళా ప్రాధాన్య చిత్రాల్లో శక్తిమంతమైన పాత్రల్ని పోషిస్తూ ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది నాయిక నయనతార. ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా కథల్ని ఎంచుకుంటున్న ఆమె.. మలయాళ అగ్రకథానాయకుడు మమ్ముట్టితో ఓ సినిమా కోసం జోడీ కట్టినట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ వార్తలన్నింటినీ నిజం చేస్తూ నయన సెట్లోకి అడుగుపెట్టినట్లు తెలుపుతూ.. ఆమె మమ్ముట్టితో కలిసి ఉన్న ఫొటోల్ని సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది చిత్రబృందం. మహేశ్ నారాయణన్ తెరకెక్కిస్తున్న ఈ భారీ ప్రాజెక్టులో మోహన్‌లాల్ కూడా ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. 'ఎమ్ఎమ్ఎమ్ఎన్' (వర్కింగ్ టైటిల్) పేరుతో ముస్తాబవుతున్న ఈ సినిమా ఇటీవలే శ్రీలంకలో చిత్రీకరణ ప్రారంభించుకుంది. ఆశీర్వాద్ సినిమాస్ నిర్మిస్తున్న ఈ సినిమాలో ఫహాద్ ఫాజిల్, కుంచాకో బోబన్ తదితరులు నటిస్తున్నారు.

## ఆర్టీసీ బస్సులో 'తండేల్'.. స్పందించిన నిర్మాత



తాజాగా విడుదలై హిట్ టాక్‌ను సొంతం చేసుకున్న చిత్రం 'తండేల్' ఈ సినిమా విడుదలైన రోజు నుంచే పైరసీ దీన్ని వేధిస్తోన్న విషయం తెలిసిందే. ఏపీఎస్ఆర్టీసీ బస్సులో దీన్ని ప్రదర్శించడంపై నిర్మాత బన్నివాసు స్పందించారు. సంస్థ ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేస్తూ పోస్ట్ పెట్టారు. "ఓ మీడియా సంస్థలో వచ్చిన వార్త ద్వారా ఏపీఎస్ఆర్టీసీ బస్సులో తండేల్‌ను ప్రదర్శించారని తెలుసుకున్నాం. ఇది చట్ట విరుద్ధం, అన్యాయం మాత్రమే కాదు సినిమాకు జీవం పోయడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తోన్న ఎంతోమంది వ్యక్తులను అవమానించడమే. ఒక సినిమా ఎంతోమంది ఆర్టిస్టులు, దర్శకులు, నిర్మాతల కల" అని పేర్కొన్నారు. దీనికి పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావును బన్నివాసు కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

నాగచైతన్య సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఫిబ్రవరి 7న థియేటర్లలో విడుదలైంది. దీన్ని పైరసీ చేసి కొందరు ఆన్‌లైన్‌లో అప్ చేయడంతో అది సోషల్ మీడియాలోనూ తెగ షేర్ అవుతోంది. ఇటీవల ఓ లోకల్ ఛానల్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. దీని గురించి నిర్మాత బన్నివాసు ప్రెస్‌మీట్‌లో స్పందించారు. "సినిమా పైరసీ వస్తుంది.. చూసేద్దామని చాలామంది అనుకుంటుంటారు. మా 'గీత గోవిందం' సినిమా పైరసీ చేసిన వారిపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. వారిలో కొందరు ఇప్పుడిప్పుడే జైలు నుంచి బయటకు వస్తున్నారు. 'గీతా ఆర్ట్స్' సినిమాలను పైరసీ చేసినవారిని, వాటిని డౌన్‌లోడ్ చేసుకొని చూసిన వారిని తేలిగ్గా వదిలేస్తామని అనుకోవద్దు" అని పేర్కొన్నారు.

## 'జాబిలమ్మా నీకు అంత కోపమా' ట్రైలర్ రిలీజ్



తమిళ నటుడు ధనుష్ మెగాఫోన్ పట్టి మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. దర్శకుడిగా ఇటీవల రాయన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న ధనుష్ మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం జాబిలమ్మా నీకు అంత కోపమా. మలయాళ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్, అనిఖా సురేంద్రన్ ఈ సినిమాలో హీరోయిన్లుగా నటిస్తుండగా పవిష్, మాథ్యూ థామస్ కథానాయకులుగా నటిస్తున్నారు. వెంకటేష్ మీనన్, రబియా ఖాటూన్, రమ్య రంగనర్థన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వండర్‌బేర్ బ్యానర్‌పై ఈ సినిమాను కస్తూరి రాజా, విజయలక్ష్మి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాను ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ట్రైలర్ చూస్తుంటే లవ్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ సంగీతం అందిస్తున్నాడు. గత ఏడాది యూట్యూబ్‌లో ట్రెండ్ అయిన గోల్డెన్ స్పారో అంటూ ప్రియాంక మోహనన్ డ్యాన్స్ చేసిన పాట కూడా ఈ సినిమాలోనిదే.

## జైలులో ఉన్నప్పుడే మంచిగా నిద్రపోయాను



తాను జైలులో మాత్రమే మంచిగా నిద్రపోయినట్లు చెప్పుకోచ్చాడు బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్. బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ తన నిద్రకు సంబంధించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. తన మేనల్లుడు అర్హాన్ ఖాన్ నిర్వహించిన డంబ్ బిర్యానీ అనే పాడ్‌కాస్ట్‌లో చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యాడు సల్మాన్ ఖాన్. ఈ పాడ్‌కాస్ట్‌లో భాగంగా సల్మాన్ మాట్లాడుతూ.. తాను జైలులో ఉన్నప్పుడే ఎక్కువగా నిద్రపోయినట్లు వెల్లడించాడు.

నాకు సాధారణంగా అందరిలాగా నిద్రపట్టదు. పడుకుంటే గంటన్నర లేదా రెండు గంటలు అంతే నిద్రపోతాను. ఆపై ఏదో ఒక రోజు నెలకు ఒకసారి, ఏడు గంటలు నిద్రపోతాను. షూటింగ్‌లో టైంలో దొరికినప్పుడు షాట్ల మధ్య నిద్రపోతాను. షూటింగ్‌లలో కుర్చీలపై పడుకున్న రోజులు కూడా ఉన్నాయి. అయితే నేను ఎక్కువగా నిద్రపోయిందంటే జైలులో ఉన్నప్పుడే. అక్కడ అయితే ఏ ఇబ్బంది లేకుండా 8 గంటలు నిద్ర పోయేవాడిని. నేను ఏం చేయాలనే ప్రదేశాలలో ఉన్నప్పుడు నిద్ర మాత్రమే పోతాను అంటూ చెప్పుకోచ్చాడు.

## 'లైలా' సినిమాకు బాయ్‌కాట్ ట్రెండ్..



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లైలా చిత్రం తాజాగా వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకలో నటుడు 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ఒక వర్గానికి కోపం తెప్పించాయి. వివరాల్లోకి వెళితే.. విశ్వక్ నటిస్తున్న తాజా చిత్రం లైలా. ఈ సినిమాకు దర్శకుడు రామ్ నారాయణ్ దర్శకత్వం వహిస్తుండగా.. సాహు గార్లపాటి నిర్మిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా వచ్చి చిత్రబృందానికి ఆల్ ది బెస్ట్ విషెస్ తెలిపాడు. అయితే ఈ వేడుకలో 30 ఇయర్స్ ఇండస్ట్రీ ఫేం పృథ్వీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష పార్టీ వైసీపీని ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశాడు. ఈ సినిమాలోని ఓ సన్నివేశం గురించి పృథ్వీ చెబుతూ.. ఇందులో నేను మేకల సత్తిగా చేశానని తెలిపారు. అయితే మేకలు ఎన్ని ఉన్నాయని షాట్ మధ్యలో అడిగితే 150 ఉన్నాయని తెలిపాను. అయితే షాకింగ్ ఎంటో కానీ సినిమా చివరిలో లెక్కేస్తే మొత్తం 11 గొర్రెలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఇదేంటో అర్థం కాలేదని, అన్నీ సినిమాలో బ్రహ్మాండంగా పెట్టారంటూ కామెంట్లు చేశారు. అయితే ఈ కామెంట్లు వైసీపీని ఉద్దేశించే చేశాడంటూ వైసీపీ అభిమానులు ఆరోపిస్తున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికలలో 151 సీట్లు గెలిచిన వైసీపీ గత ఎన్నికలలో 11 సీట్లకు మాత్రమే పరిమితం అయ్యింది. దీంతో పృథ్వీ వైసీపీ గురించే కామెంట్లు చేశాడని లైలా సినిమాను బాయ్‌కాట్ చేయాలంటూ ట్రెండ్‌ని స్టార్ట్ చేశారు. చిత్రబృందం నేడు సాయంత్రం ప్రెస్‌మీట్ పెట్టి క్షమాపణలు చెప్పబోతున్నట్లు తెలుస్తుంది.

## కుమారుడి మాటలు గుర్తుచేసుకున్న సైఫ్ అలీఖాన్



దాడి జరిగిన తర్వాత మొదటిసారి సైఫ్ అలీఖాన్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఆ సమయంలో తన కుమారుడి మాటలు గుర్తుచేసుకున్నారు.

దుండగుడి దాడిలో బాలీవుడ్ హీరో సైఫ్ అలీఖాన్ గాయపడిన విషయం తెలిసిందే. ఆసుపత్రిలో చికిత్స తీసుకొన్న ఆయన ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. దాడి తర్వాత మొదటిసారి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సైఫ్.. ఆరోజు తన కుమారుడు తైమూర్ మాటలను గుర్తుచేసుకున్నారు. కత్తితో పొడిచినట్లు మొదట తనకు తెలియలేదని చిన్న గాయం అయిందనుకున్నట్లు సైఫ్ అన్నారు. తర్వాత వీపు భాగంలో నొప్పి రావడంతో కత్తితో దాడి చేసినట్లు తెలిసిందన్నారు.

"నాకు వీపులో విపరీతమైన నొప్పి కలిగింది. అప్పుడు గమనిస్తే కత్తితో దాడి చేసినట్లు తెలిసింది. అది చూసి కరీనాకపూర్ ఎంతో కంగారుపడింది. అందరికీ ఫోన్లు చేసింది. ఎవరూ ఫోన్ తీయలేదు. ఒకరినొకరం చూసుకున్నాం. నేను బాగానే ఉన్నాను.. నాకేం కాదని ఆమెకు ధైర్యం చెప్పాను. తైమూరు నా దగ్గరకు వచ్చి 'నాన్నా.. నువ్వు చనిపోతావా?' అని అడిగాడు. అలా ఏం జరగదన్నాను" అని చెప్పారు.

సైఫ్‌ను ఇబ్రహీం ఆసుపత్రిలో చేర్చినప్పుడు అతడితో పాటు తైమూర్ కూడా ఆసుపత్రికి వచ్చినట్లు లీలావతి వైద్యులు విడుదల చేసిన నివేదికలో ఉంది. దీని గురించి సైఫ్ మాట్లాడుతూ.. "దాడి జరిగిన తర్వాత కొంతసేపటికి నా కుమారుడు చాలా కూల్‌గా ఆలోచించాడు. 'నేనూ మీతో వస్తాను' అని ఆసుపత్రికి వచ్చాడు. నేను కూడా ఒంటరిగా వెళ్లాలనుకోలేదు. అందుకే నాతోపాటు తైమూర్‌ను తీసుకెళ్లాను. ఒకవేళ నాకు ఏమైనా జరిగినా ఆ సమయంలో నా కుమారుడు నా పక్కనే ఉండాలని కోరుకున్నాను" అని సైఫ్ వివరించారు. ముగ్గురూ ఆటోలోనే ఆసుపత్రికి వెళ్లినట్లు చెప్పారు. మరోవైపు ఈ దాడి కేసులో కీలక పురోగతి కనిపిస్తోంది. దర్యాప్తులో భాగంగా ముంబయి పోలీసులు ఇటీవల ఐడెంటిఫికేషన్ పెరేడ్ చేపట్టారు. ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌ను ఈ కేసులో ప్రత్యక్ష సాక్షులైన సైఫ్ ఇంటి సహాయకులకు చూపించారు. ఆర్థర్ జైలులో అధికారుల సమక్షంలో జరిగిన ఈ ఐడెంటిఫికేషన్ పెరేడ్‌లో నిందితుడిని వారు గుర్తించారు. సైఫ్‌పై దాడి చేసింది అతడేనని తెలిపారు.

## ప్రియుడికి ప్రేమతో విషెస్..



పాయల్ రాజ్‌పుత్ తాజాగా తన లవర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపింది. పంజాబీ ఇండస్ట్రీలో ఉన్నప్పుడు పాయల్ రాజ్‌పుత్‌కు ఈ సౌరభ్ ధింగ్రాకు పరిచయం, ప్రేమ వంటివి ఏర్పడినట్టుగా ఉన్నాయి. నిత్యం పాయల్ వెంటే ఇతగాడు కనిపిస్తుంటాడు. షూటింగ్‌కి ఎక్కడకు వెళ్లినా ఇతగాడు ఉంటాడు. ఇక పాయల్‌కు మేనేజర్‌గానూ వ్యవహరిస్తున్నాడని పిస్తోంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ డేటింగ్ అంటూ చక్కర్లు కొట్టేస్తున్నారని ఆ ఫోటోలను చూస్తేనే తెలుస్తోంది. పాయల్ రాజ్‌పుత్ ప్రస్తుతం తెలుగు తెరపై ఎక్కువగా సందడి చేయడం లేదు. మంగళవారం అంటూ మంచి చిత్రాన్ని తన ఖాతాలో వేసుకుంది. నటిగానూ మెప్పించే ప్రయత్నం చేసింది. కానీ పాయల్‌కు మళ్లీ ఓ మంచి ఆఫర్ రాలేదనిపిస్తోంది. వెంకటలచ్చిమి అనే ప్రాజెక్టులో పాయల్ అయితే నటిస్తోంది. ఈ మధ్యే మంగళవారం సీక్వెల్‌కు సంబంధించిన రూమర్లు వచ్చాయి. అయితే ఈ రెండో పార్టులో మాత్రం పాయల్ నటించడం లేదని, ఆమె పాత్రతో సంబంధం లేదని అంటున్నారు.

ఇక పాయల్ ఇప్పుడు మళ్లీ బిజీ అయ్యే ఛాన్స్ అయితే కనిపించడం లేదు. ఇక పాయల్ ఎక్కువగా తన ప్రియుడు మీదే ఫోకస్‌తో ఉన్నట్టుగా కనిపిస్తోంది. అతనితో కలిసి ఈ మధ్య ఓ ప్రైవేట్ ఆల్బమ్ కూడా చేసింది. ఈ ఇద్దరూ కూడా ప్రస్తుతం డేటింగ్‌లో ఉన్నారని, ఇక త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కుతారని అంతా అనుకుంటున్నారు. మరి పాయల్ మాత్రం ఇంకా ఈ రిలేషన్ మీద అధికారికంగా స్పందించలేదు. ఈ ఫోటోలు, ఈ పోస్టులు చూస్తే మాత్రం ఇంకా ప్రత్యేకంగా చెప్పాల్సిన పని ఏముందని అంతా అనుకుంటున్నారు. తాజాగా పాయల్ రాజ్‌పుత్ తన ప్రియుడికి ప్రేమగా బర్త్ డే విషెస్ చెప్పింది. నువ్వే నా ప్రపంచం.. అలాంటి నా ప్రపంచానికి పుట్టిన రోజు శుభాకాంక్షలు.. నీలాంటి వాడు నాకు దొరకడం నా అదృష్టం.. ఎలాంటి పరిస్థితుల్లోనూ నన్ను విడిచి పెట్టకుండా నాకు అండగా నిలబడుతావ్.. నాపై ఇంత ప్రేమను కురిపిస్తూ.. నాకు మార్గదర్శకంగా ఉంటున్నందుకు థాంక్స్.. ఆ దేవుడు నీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ ప్రత్యేకమైన రోజున కోరుకుంటున్నాను.. అని పాయల్ పోస్ట్ వేసింది. పాయల్ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీ అవుతుందా? లేదా? అన్నది చూడాలి. ఆమెకు మళ్లీ అజయ్ భూపతి ఛాన్స్ ఇచ్చే వరకు బ్రేక్ వచ్చేలా కనిపించడం లేదు. ఆర్ఎక్స్ 100 తరువాత మళ్లీ మంగళవారం మూవీతోనే ట్రెండ్ అయింది. మళ్లీ పాయల్‌కు ఎప్పుడు బ్రేక్ వస్తుందో చూడాలి.

## అది అసలు జరిగే పనేనా?..

పవన్ కళ్యాణ్ తీన్ మార్ రీ రిలీజ్ కోసం ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారు. గత ఏడాది బండ్ల గణేష్ సైతం తీన్ మార్ రీ రిలీజ్ అంటూ సందడి చేశారు. కానీ గబ్బర్ సింగ్ లైన్‌లోకి వచ్చింది. రీ రిలీజ్ కోసం పెట్టిన ప్రెస్ మీట్, అందులో బండ్ల గణేష్ మాట్లాడిన మాటలు, ఇచ్చిన స్పీచ్ బాగానే వైరల్ అయింది. ఇక ఇప్పుడు తీన్ మార్ గురించి, దాని డబ్బింగ్ సమస్యల గురించి ఓ నెటిజన్ కంప్లైంట్ చేశాడు. దానికి బండ్ల గణేష్ రియాక్ట్ అయ్యాడు.

బండ్ల గణేష్ తీన్ మార్ రీ రిలీజ్ కోసం చాలానే కష్టపడుతున్నాడు. గత ఏడాదే తీన్ మార్ రీ రిలీజ్ చేస్తానని అన్నాడు. కానీ అప్పటికే పోటీలోకి గబ్బర్ సింగ్, గుడుంబా శంకర్ వంటి చిత్రాలు వచ్చాయి. ప్రతీ ఏడాది పవన్ కళ్యాణ్ చిత్రాలు రీ రిలీజ్ అవుతూనే ఉన్నాయి. తొలిప్రేమ, తమ్ముడు, జల్సా, ఖుషి ఇలా అన్ని చిత్రాలు రీ రిలీజ్ అయ్యాయి. ఇక తీన్ మార్ మూవీని మరోసారి చూడాలని ఫ్యాన్స్ కూడా కోరుతున్నారు. బండ్ల గణేష్ కూడా తీన్ మార్ మూవీని మళ్లీ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు.

తాజాగా తీన్ మార్ డబ్బింగ్ మీద ఓ ఫ్యాన్ ఫిర్యాదు చేశాడు. అసలు ఇలా లైవ్ డబ్బింగ్ ఎందుకు ఓకే చేశావ్ అన్నా.. థియేటర్లో అసలు డైలాగ్స్ కూడా వినిపించలేదు అని ట్వీట్ వేశాడు. దీనిపై బండ్ల గణేష్ రియాక్ట్ అయ్యాడు.. ఓకే ఇప్పుడు మళ్లీ డబ్బింగ్ చేయించి.. మంచిగా మిక్సింగ్ చేసి రీ రిలీజ్ చేస్తాను అని మాటిచ్చాడు. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇది



సాధ్యమేనా? అని అంతా అనుకుంటున్నారు.

మళ్లీ డబ్బింగ్, మిక్సింగ్ అంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. మళ్లీ డబ్బింగ్‌లో ఏదైనా ఇష్యూ వస్తే.. ఆర్టిస్టులు చెప్పేందుకు ముందుకు వస్తారా? అసలు వాళ్ల డేట్లు ఇప్పుడు దొరుకుతాయా? అన్నది కూడా డౌటే. కానీ బండ్లన్న మాత్రం ఇలా అభిమానికి మాత్రం మాటిచ్చేశాడు. చూస్తుంటే బండ్లన్న తీన్ మార్ రీరిలీజ్ పట్ల పంతంతోనే ఉన్నాడనిపిస్తోంది.

బండ్లన్న మళ్లీ ఓ బ్లాక్ బస్టర్ సినిమాను తీస్తానని అన్నాడు. కానీ ఇంత వరకు అడుగు ముందుకు పడలేదు. కాంబినేషన్ సెట్ అవ్వడం లేదో.. మరేతర కారణాలు ఏమైనా ఉన్నాయో గానీ.. ఇంత వరకు బండ్ల గణేష్ కొత్త మూవీకి సంబంధించిన అప్డేట్ రాలేదు. ఒకప్పుడు వరుసగా స్టార్ హీరోలతో సినిమాలు తీసి బ్లాక్ బస్టర్లు అందుకున్న సంగతి తెలిసిందే.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,